జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

సంపుటి 7 సంచిక 126 | హైదరాబాద్, జులై 20 గురువారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్...

రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523



## నేటి నుంచి రూ. 70లకే కిలో టమాటో..

రంగంలోకి దిగిన కేంద్ర సహకార నాఫెడ్..

(వివరాలు 2లో..)

## తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ అలోక్ అరాధే.. జడ్జిగా జస్టిస్ సామ్ కోషి నియామకం



హైదరాబాద్: తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అలోక్ కుమార్ అరాధే నియామకమయ్యారు. ప్రస్తుతం ఆయన కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తిగా పని చేస్తున్నారు. ఈ నెల 5న సుప్రీంకోర్టు కొలీజియం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తుగా బదిలీ చేస్తూ కేంద్రానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే. బుధవారం రాష్ట్రపతి కొలీజియం సిఫారసులకు ఆమోదముద్ర వేయడంతో న్యాయశాఖ నోటిఫై చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

జస్టిస్ అలోక్ కుమార్ గురించి..

జస్టిస్ అలోక్ అరాధే స్వరాష్ట్రం మధ్యప్రదేశ్. ఆయన 1964 ఏప్రిల్ 13న రాయపుర్‌లో జన్మించారు. 1988 జులై 12న అడ్వొకేట్‌గా తన పేరును నమోదుచేసుకున్నారు. 2007లో సీనియర్ న్యాయవాది హోదా పొందారు. (మిగతా 2లో..)

## కురిసిన చినుకు..మురిసిన రైతు



నాటు వేసేందుకు పొలంలో నారు పంచుతున్న రైతు

## మురుగు కాలువ లేక అంటురోగాలు..

### సమస్య పరిష్కరించాలన్న బీజేపీ నేత



హైదరాబాద్: మేడ్చల్ మున్సిపల్ పట్టణంలోని అద్వెల్లి మున్సిపల్ పట్టణ మూడో వార్డులో అంతర్గత మురుగు కాలువలను నిర్మించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలోని మూడో వార్డులోని ఇందిరమ్మ కాలనీ వద్ద అంతర్గత మురుగు కాలువ లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై ఏరులై పారుతోందన్నారు. దీంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మూడో ఈ విషయాన్ని ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు తెలియజేసినా నామమాత్రంగా రిపేరు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని ప్రేమ్ దాస్ అన్నారు. అంతే కాకుండా పక్కనే ఉన్న పేదలకు ఈ సమస్య చాలా రోజుల నుండి ఇబ్బందులకు గురి చేస్తున్నప్పటికీ మున్సిపల్ కౌన్సిలర్, అధికారులు పట్టించుకోకపోవడం లేదని ప్రేమ్ దాస్ ఆరోపించారు. దీంతో ఓపెన్ ప్లాట్ లలో నిలువ ఉన్న మురుగు నీటితో దోమలు, ఈగలు పెరిగిపోతున్నాయని, అంటువ్యాధులు ప్రబలుతున్నాయని చెప్పారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రాణాలు తీస్తున్న చేవెళ్ల రోడ్డు..

### పట్టించుకోని అధికారులు.. ప్రభుత్వానికి చెడ్డపేరు!



హైదరాబాద్: ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం వెరసి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మున్సిపాల్టీ పరిధిలోని చేవెళ్ల రోడ్డులో వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు. రెండేండ్ల నుంచి పరిస్థితితో ఎట్లాంటి మార్పు రాలేదు. ఒకవైపు తెలంగాణ ప్రభుత్వం రహదారులకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నట్టు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చెబుతున్నా.. ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. చేవెళ్ల రోడ్డులో రోడ్డు దెబ్బతినడంతో వాహనదారులు యాక్సిడెంట్లకు గురవుతున్నారు. మూడు నెలల క్రితం పర్వేద గ్రామానికి చెందిన మహిళ రోడ్డుపై ఉన్న గుంతల కారణంగా ద్విచక్ర వాహనం కుదుపులకు కిందపడిపోయింది. అక్కడికక్కడే ఆమె చనిపోయింది. ఇట్లా ఈ రోడ్డులో జర్నీ చేసిన వారు చాలామంది కుదుపులకు వెన్నుపూస, నడుం నొప్పులతో బాధపడుతూ హాస్పిటళ్లకు క్యూకడుతున్నారు. ఇక.. ఇప్పుడు వీడకుండా కురుస్తున్న వర్షాలతో రోడ్డు గుంతలలో నీళ్లు నిలిచిపోయాయి. అక్కడ రోడ్డుందా గుంత ఉందా తెలియకపోవడంతో వాహనదారులు అట్లనే వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారు.

## సియాచిన్ గ్లేసియర్‌లో అగ్నిప్రమాదం.. ఆర్మీ అధికారి మృతి

హిమాలయాల్లోని సియాచిన్ గ్లేసియర్‌లో బుధవారం తెల్లవారు జామున అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆర్మీ ఆఫీసర్ మృతి చెందారు. మరో ముగ్గురు సైనికులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులైన సైనికులను ఆర్మీ అధికారులు సమీప ఆస్పత్రికి తరలించారు. ఆర్మీ ఆఫీసర్ మృతదేహాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు. మృతి చెందిన ఆఫీసర్‌ను కెప్టెన్ అన్షుమాన్ సింగ్‌గా గుర్తించారు. సియాచిన్‌లో మందు గుండు సామాగ్రి డంప్ వద్ద ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన కెప్టెన్ సింగ్.. తోటి సైనికులను కాపాడేందుకు తీవ్రంగా శ్రమించారు.

## బొమ్మరాస్‌పేటలో భూ మాఫియా..


### ధరణిలో లోపం, అధికారుల సాయంతో భూ కబ్జాకు ప్లాన్?!



హైదరాబాద్: శామీర్‌పేట మండల తహసీల్దార్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారుల సహకారంతో భూ కబ్జాదారులు, కొందరు రాజకీయ నాయకులతో కలిసి భూ మాఫియాగా ఏర్పడ్డట్టు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద భూ కుంభకోణాన్ని అమలు చేసేందుకు పథకం రచించారని బొమ్మరాస్ పేట్ రైతు సంక్షేమ సంఘం సభ్యులు ఆరోపించారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో బాధితులు మాట్లాడుతూ.. ధరణిలో లోపాలను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా దాదాపు 300 మంది చిన్న రైతులు సాగుచేసుకుంటున్న సుమారు 500 ఎకరాల భూమిని లక్ష్యంగా చేసుకుని అక్రమంగా వారి జీవనోపాధిని దూరం చేసేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. బొమ్మరాస్‌పేట్ గ్రామంలోని రైతులమైన తాము సుమారు 40-50 సంవత్సరాల క్రితం భూములను కొనుగోలు చేశామని. అప్పటి నుండి కబ్జాలో ఉన్నామని తెలిపారు. తాము ధరణిలో ఇ-పాస్‌బుక్‌లతో రికార్డులో ఉన్నామని, రైతు బంధు, రైతు భీమా వంటి అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందుతున్నట్టు చెప్పారు. ధరణి ప్రవేశపెట్టిన తర్వాత పరిస్థితి పూర్తిగా న్యాయవాదులకు అనుకూలంగా మారిందన్నారు. దాని సాఫ్ట్‌వేర్‌లోని లోపాల కారణంగా అనధికారిక, సంబంధం లేని వ్యక్తులు ఇతరులకు చెందిన భూముల కోసం మ్యుటేషన్లు, పాస్‌బుక్‌లు జారీ చేస్తున్నారని, వాటి కోసం దరఖాస్తులను దాఖలు చేయడానికి అనుమతించడం ల్యాండ్ మాఫియాకు అనుకూలంగా మారిందని ఆరోపించారు. దుగ్గిరాల కుటుంబానికి చెందిన వారసులు, భూ కబ్జాదారులు, రాజకీయ నాయకులు, కొందరు అవినీతిపరులైన రెవెన్యూ అధికారులతో తమ భూములను లాక్కోవడానికి యత్నిస్తున్నారని, దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని కోరారు.


## స్కేట్ బోర్డ్‌పై సెన్సేషన్..

### ఏషియన్ గేమ్స్‌కి ఎంపికైన ధ్రువి.. తొలి తెలంగాణ ప్లేయర్‌గా రికార్డు



హైదరాబాద్: పిట్ట కొంచెం.. కూత ఘనం. ఈ సామెతకి సరిగ్గా సరిపోతోంది ఈ పదిహేనేళ్ల ధృవి . బేగంబజార్ కి చెందిన ధృవి.. గత ఏడేళ్లుగా ఎల్బీ స్టేడియంలో స్కేటింగ్ చేస్తోంది. ఇప్పటికే పదుల సంఖ్యలో రాష్ట్ర, జాతీయ మెడల్స్ సాధించిన ఈ చిచ్చర పిడుగు ఇప్పుడు స్కేట్ బోర్డ్ లో ఏసియన్ గేమ్స్ కి సెలెక్ట్ అయిన వన్ అండ్ ఓన్లీ తెలంగాణ ప్లేయర్ గా రికార్డ్ ని క్రియేట్ చేసేంది. తనది మిడిల్ క్లాస్ ఫ్యామిలీ. కానీ స్కేటింగ్ అంటే పిచ్చి. పిచ్చి కంటే ప్రాణం అనాలేమో. ఎవరో ఫ్రెండ్ ఆడుతుంటే చూసిన ఈ అమ్మాయి తానుకూడా స్కేట్ బోర్డ్ పై పరుగులు పెట్టాలనుకుంది. అనుకున్నది వాళ్ల నాన్నతో చెప్పింది. దీంతో ఎల్బీ స్టేడియంలోని శాట్స్ స్కేటింగ్ కోచ్ జితేందర్ గుప్తా దగ్గర ట్రైనింగ్ స్టార్ట్ చేసింది. ఫస్ట్ స్పీడ్ స్కేట్ బోర్డ్ పై పరుగులు పెట్టిన ధృవి ఆ తర్వత రోలర్ హాకీ లో తన ప్రతిభ చాటుకుంది. అయితే అది నాన్ ఒలంపిక్ గేమ్ అవ్వడంతో ధృవి ప్రతిభని గమనించిన కోచ్ ఒలంపిక్ గేమ్ అయిన స్కేట్ బోర్డ్ లోకి మార్చాడు. (మిగతా 2లో..)

## పుతిన్ దక్షిణాఫ్రికా పర్యటన రద్దు..



మాస్కో: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తన దక్షిణాఫ్రికా పర్యటనను రద్దు చేసుకున్నారు. దేశం దాటి దక్షిణాఫ్రికాకు వెళ్తే తనను అరెస్ట్ చేస్తారేమోనన్న భయంతో ఆయన తన పర్యటనను విరమించుకున్నారు. దాంతో అధ్యక్షుడు పుతిన్‌కు బదులుగా రష్యా విదేశాంగ శాఖ మంత్రి సెర్గీ లవ్‌రోవ్ దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లనున్నారు. రష్యా తరఫున బ్రిక్స్ సదస్సులో పాల్గొననున్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయ నేర న్యాయస్థానం ఈ ఏడాది మార్చి నెలలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై అరెస్ట్ వారెంట్ జారీచేసింది. దాంతో పుతిన్ తన దేశం దాటి వస్తే అరెస్టయ్యే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో వచ్చే ఆగస్టు నెలలో దక్షిణాఫ్రికాలో జరుగనున్న బ్రిక్స్ దేశాల 15వ సదస్సుకు హాజరుకావాల్సి ఉన్న ఆయన తన పర్యటనను రద్దు చేసుకున్నారు. తనకు బదులుగా తన విదేశాంగ మంత్రి సెర్గీ లవ్‌రోవ్‌ను దక్షిణాఫ్రికాకు పంపనున్నట్లు తెలిపారు. ఇదిలావుంటే వచ్చే నెలలో దక్షిణాఫ్రికాలో బ్రిక్స్ దేశాల 15వ సదస్సు జరుగనుంది. ఈ సదస్సుకు బ్రిక్స్ సభ్యదేశాల ప్రతినిధులందరూ హాజరుకానున్నారు. కాగా, ఈ సదస్సుకు సంబంధించిన ఏర్పాట్లను ఇప్పటికే పూర్తిచేసినట్లు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసా ప్రకటించారు.

## మణిపూర్‌లో దారుణం..

### ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి, సామూహిక లైంగిక దాడి



ఇంఫాల్: హింస, అల్లర్లతో అట్టుడుగుతున్న మణిపూర్‌లో దారుణం జరిగింది. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించారు. అనంతరం వారిపై సామూహిక లైంగిక దాడికి పాల్పడినట్లు గిరిజన సంఘం ఆరోపించింది. రాజధాని ఇంఫాల్‌కు 35 కిలోమీటర్ల దూరంలోని కాంగ్‌పోక్పి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మే 4న ఈ హేయమైన సంఘటన జరిగినట్లు ఆదివాసీ గిరిజన నాయకుల ఫోరమ్ (ఐటీఎల్ఎఫ్) ఆరోపించింది. ఈ సంఘటనకు ముందు లోయ ప్రాంతంలోని మెజార్టీ వర్గమైన మైతీ, కొండ ప్రాంతాల్లో నివసించే కుకీ వర్గం మధ్య ఘర్షణలు చెలరేగాయి. కాగా, మే 4న జరిగిన ఈ దారుణ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ సంఘటనపై పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే మణిపూర్ పోలీసులు ఈ సంఘటనపై ఇంకా స్పందించలేదు. దీనిపై ఎలాంటి కేసు నమోదు కాలేదు. అలాగే ఎవరినీ అరెస్ట్ చేయలేదు. మరోవైపు, మణిపూర్‌లోని బీజేపీ ప్రభుత్వం రెండు నెలల కిందట ఎస్టీ స్టేటస్ కోసం డిమాండ్ చేస్తున్న మైతీ వర్గానికి అనుకూలంగా నిర్ణయం తీసుకుంది. కుకీ వర్గం దీనిని వ్యతిరేకించడంతో నాటి నుంచి ఈ రెండు వర్గాల మధ్య ఘర్షణలు చెలరేగుతున్నాయి. ఈ హింసలో వందలాది మంది మరణించగా వేలాది మంది నిరాశ్రయులయ్యారు.

## తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ అలోక్ అరాధే..

(మొదటి పేజీ తరువాయి)

2009 డిసెంబరు 29న మధ్యప్రదేశ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియామకమయ్యారు. 2011 ఫిబ్రవరి 15న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందగా.. 2016 సెప్టెంబరు 16న జమ్మూకశ్మీర్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2018 మే 11 నుంచి ఆగస్టు 10 వరకు అదే హైకోర్టులో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు. 2018 నవంబరు 17న కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2022 జులై 3 నుంచి అక్టోబరు 15వరకు కర్ణాటక హైకోర్టు తాత్కాలిక సీజేగా పని చేశారు. ఇటీవల తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో జస్టిస్ అలోక్ అరాధనేను నియమించింది.

తెలంగాణ హైకోర్టు జడ్జిగా జస్టిస్ సామ్ కోషి

తెలంగాణ హైకోర్టు జడ్జిగా జస్టిస్ సామ్ కోషిని బదిలీ చేస్తూ కేంద్రం బుధవారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ విషయాన్ని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఆయన ఛత్తీస్‌గఢ్ హైకోర్టులో పని చేస్తున్నారు. ఆయన అక్కడి నుంచి బదిలీ చేయాలని స్వయంగా సుప్రీంకోర్టు కొలీజియానికి విజ్ఞప్తి చేశారు. అయితే, మొదట ఆయనను మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ చేయాలని ప్రతిపాదించగా.. ఆయన మధ్యప్రదేశ్ మినహా మరో కోర్టుకైనా బదిలీ చేయాలని కోరారు. ఈ మేరకు ఆయనను తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేసింది.

మరో నాలుగు రాష్ట్రాలకు..

తెలంగాణతో పాటు గుజరాత్, కేరళ, ఒడిశా హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తులు నియామకయ్యారు. గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సునీతా అగర్వాల్, గుజరాత్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆశిశ్ జే దేశాయ్ కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియామకమయ్యారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి ఎస్ మురళీధర్ 2023 ఆగస్టు 7న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఒడిశా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుభాసిస్ తలపాత్ర ఒడిశా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమిస్తూ కొలీజియం చేసిన సిఫారసులకు రాష్ట్రపతి ఆమోదం తెలుపగా.. కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 5న ఆయా హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులుగా న్యాయమూర్తుల పేర్లను భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సంజీవ్ ఖన్నాలతో కూడిన సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసిన విషయం తెలిసిందే.

## నేటి నుంచి రూ. 70లకే కిలో టమాటో..

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ:దేశంలో ద్రవ్యోల్బణం కారణంగా, ప్రత్యేక వ్యక్తుల సాధారణ బడ్జెట్ క్షీణించింది. బెండకాయ, పొట్లకాయ, చేదు, కొత్తిమీర, పచ్చిమిర్చి, క్యాప్సికమ్‌తో సహా అన్ని రకాల ఆకుకూరలు ముట్టుకుంటే ఆకలి కూడా మాయం అవుతోంది. కానీ టమాటా అత్యధిక ధర మండిపోతోంది. ద్రవ్యోల్బణం సమస్య ఏంటంటే టమోటా ధర కిలో రూ.250కి చేరింది. ఢిల్లీ–ఎన్‌సీఆర్‌తో సహా పలు రాష్ట్రాల్లో టమాటా ధర కిలో రూ.200 నుంచి రూ.250కి పెరిగింది. అదే సమయంలో, చండీగఢ్‌లో ప్రజలు ఒక కిలో టమోటా కోసం 300 రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతోంది.అయితే ద్రవ్యోల్బణానికి బ్రేకులు వేసేందుకు కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాయి. అయినా ధరలు తగ్గుతాయన్న ఆశలు కనిపించడం లేదు. అటువంటి పరిస్థితిలో, కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్ స్వయంగా ఢిల్లీ, నోయిడా, లక్నోతో సహా దేశంలోని అనేక నగరాల్లో కిలో రూ.80 చొప్పున టమోటాలను విక్రయించడం ప్రారంభించింది. అయితే ఇప్పుడు ప్రభుత్వ స్టాల్స్‌లో కిలో రూ.80 కంటే తక్కువ ధరకే టమాటా కొనుగోలు చేయవచ్చు. జులై 20 నుంచి కిలో రూ.70 చొప్పున టమాట విక్రయిస్తామని, తద్వారా ద్రవ్యోల్బణం అదుపులో ఉంటుందని నాఫెడ్ ప్రకటించింది.

**పెరుగుతున్న టమాటా ధరలకు బ్రేక్ ..**

టమాటా ధరలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని నిపుణులు చెబుతున్నారు. గురువారం నుంచి నాఫెడ్ దేశంలోని వివిధ నగరాల్లో టమాటాలను కిలో రూ.70కి విక్రయించనుంది. విశేషమేంటంటే.. తక్కువ ధరకు టమాటా విక్రయించేందుకు కేంద్ర ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల శాఖ కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి టమోటాలను కొనుగోలు చేయనుంది. ఇలా చేయడం వల్ల రాష్ట్రాల్లో పెరుగుతున్న టమాటా ధరలకు బ్రేక్ పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## స్కేట్ బోర్డ్‌పై సెన్సేషన్..

(మొదటి పేజీ తరువాయి)

చదువులోనూ టాప్..

ఇక అందులో గత ఆరేళ్లుగా వరుసగా రాష్ట్ర స్థాయిలో పోటీల్లో మెడల్స్ సాధించడంతో పాటు 57వ నేషనల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ లో బ్రౌంజ్ మెడల్, 59వ నేషనల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ లో గోల్డ్ మెడల్ ని సాధించింది. ఇక ఏసియన్ గేమ్స్ కోసం సెలక్షన్స్ ట్రయల్స్ పాల్గొన్న 12 మంది అమ్మాయిల్లో ధృవినే నంబర్ ప్లేస్ సాధించి ఏసియన్ గేమ్స్ కి అర్హత సాధించడం విశేషం.ధృవి ఏసియన్ గేమ్స్ లో సెలక్ట్ అవ్వడం గర్వంగా ఉందంటున్నారు తల్లిదండ్రులు. ప్రస్తుతం నవచైతన్య జూనియర్ కాలేజ్ లో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న ధృవి చదవులోను టాప్ ఉందంటున్నారు. టెన్త్ క్లాస్ లో 9.7 సాధించిందన్నారు. ఇక స్కూల్ కి ఇప్పుడు కాలేజ్ కి రెగులర్ గా వెళ్తూనే. ఎల్బీ స్టేడియంలో రోజుకు ఉదయం ఐదగంటల నుంచి ఏడుగంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు ప్రాక్టీస్ చేస్తుందన్నాంటున్నారు. తమది మిడిల్ క్లాస్ ఫ్యామిలీ అయినా ధృవిలో ఉన్న పట్టుదలని చూసి ఏరోజు తమ ఇబ్బందల గురించి చెప్పలేదంటున్నారు.

ఎల్బీ స్టేడియంలో ఉన్న అరకొర వసతుల్లోనే ప్రాక్టీస్ చేస్తూ రాష్ట్రం గర్వించే ప్లేయర్ గా ఎదుగుతోంది ధృవి. తమకు మరిన్నీ ఫెసిలిటీస్ కల్పిస్తే.. తాను అంతర్జాతీయ స్థాయిలో మరిన్నీ మెడల్స్ తీసుకురావడంతో పాటు తనలాంటి మరింతమంది ప్లేయర్లు తయారు అవుతారంటోంది.

## ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్



సైదాపూర్ ప్రజా పాలన జూలై 19: కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం రాములపల్లి గ్రామంలోని భవండ్ల అశోక్ సన్నాఫ్ నరసయ్య ,వయసు 33 సంవత్సరాలు కులము, మాల అనే వారి ఇంటిలో పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారంతో పెట్రోలింగ్ చేయగా కనకం సంజీవ్. మేడిపల్లి వివేక్. పిల్లి శ్రీధర్. బత్తుల ప్రవీణ్. పోడేటి శ్రీనివాస్. వేమునూరు ఆనంద్. లు పేకాడుతుండగా ఎస్సై మరియు వారి సిబ్బంది పెట్రోలింగ్ చేయుచుండగా నమ్మదగిన సమాచారం రావడంతో పై అధికారుల ఆర్డర్ మేరకు వారి ఇంటిలోకి వెళ్లి చూడగా, ఆరుగురు పేకటా అదు చున్నారు వారి వద్ద నుండి 27,900 రూపాయలు సీజ్ చేయడమైనది హెడ్ కానిస్టేబుల్ 369 కొమురయ్య గారి ఫిర్యాదు మేరకు ఎస్సై జన్ను ఆరోగ్యం కేసు నమోదు చేశారు.

## జోరువానలో కల్లూరు మండలంలో పర్యటించిన నారపోగు దీప్తి




కల్లూరు, జూలై 19 (ప్రజాపాలన న్యూస్): దళిత సంక్షేమ సంఘం, జేఏసీ బలపరిచిన సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి నారపోగు దీప్తి బుధవారం కల్లూరు మండలంలో పర్యటించారు. ఎడతెరిపి లేని వర్షం కురుస్తున్నప్పటికీ ఆమె ప్రజలను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు తమ సమస్యలను ఆమెకు విన్నవించారు. అనంతరం దీప్తి మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో తన దృష్టికి వచ్చిన వాటిని తప్పకుండా పరిష్కరించేందుకు నిరంతరం శ్రమిస్తానన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సమస్యలు పరిష్కారములో వైఫల్యం చెందిందన్నారు. అగ్రకుల వారికే పెద్దపీట వేస్తోందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలతో పాటు అగ్రకుల పేదలను కలుపుకొని పోయి వారి మద్దతుతో పోటీ చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి కొలిక్కిపోవు ధర్మరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ తుంగ రామకృష్ణ, మండల కన్వీనర్ విజయ్ కుమార్ జిల్లా అధ్యక్షులు పాశం సాయి, గంటా రాంబాబు, ఎస్టీ జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాల లలో రెండు మాధ్యమాలలో పరీక్ష లు నిర్వహించాలి: ఆం.ప్ర.విధ్యాపరిరక్షణ కమిటి.




గుంటూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లో ప్రాథమిక పాఠశాల లను ముక్కలు చేయడం ఆపాలనీ,జి.ఓ.నెం.84,85,117 లను రద్దు చేయాలనీ ఎపిటిఎఫ్ ((1938) రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కట్టెబోయిన నరసింహారావు అన్నారుగుంటూరు కలెక్టరు కార్యాలయం నందు దర్నా కార్యక్రమం ను నిర్వహించారు.ఈ సందర్భంగాపి.డి.యస్.యు.రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ యు.గనిరాజు మాట్లాడుతూ ఉన్నత పాఠశాల లో సమాంతర,మైనరు మాధ్యమాలను కొనసాగించాలనీ కోరారు.జిల్లా అధ్యక్షులు గోవిందు వెలాంగణిరాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ యం.వి.ప్రసాద్ మాట్లాడుతూ తరగతి గదిలో/ సెక్షన్ లో విద్యార్దుల గరిష్ఠ పరిమితిని గానీ వారంలో ఉపాధ్యాయుల గరిష్ఠ పిరిడియడ్ లను గానీ పెంచరాదానీఎయిడెడ్ పాఠశాల లను మూసివేత లు ఆపివేయాలనీ కోరారు. ఎపిటియఫ్ గుంటూరు జిల్లా ప్రదాన కార్యదర్శి మేకల సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రం లో 50,677 ఉపాద్యాయ పోస్ట్ ల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలనీపాఠశాల లను సి.బి.యస్.ఇ కు అనుభందం చేయరాద అని కోరారు.. ఐ.ఏఫ్ టి యు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ యన్.వి.క్రిష్ణ మాట్లాడుతూ. ప్రజా వ్యతిరేక “ జాతీయ విద్యావిదానం..2020” ను రాష్ట్రం లో అమలుచేయరాదుకోరారు. ఎ.ఐ.యస్.ఏఫ్ నగర నాయుకులు డేవిడ్,కిరణ్ మాట్లాడుతూశాస్త్రీయ దృకృధాన్ని కలిగించే,సంస్కరణోద్యమం,స్వాతంత్రోద్యమం,అనంతరం సామాజిక అసమానతలను వ్యతిరేకంగా నిరాశ్రీయుకరణకు వ్యతిరేకంగా జరిగే ఉధ్యమం పాఠాలను తొలగించరాదు.ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ టి.నాగేశ్వరరావు మాట్లాడుతూ చరిత్రనుమతోన్మోద,మనువాద దృకృధం లో మార్చుడాన్ని మానుకోవాలి.విధ్యను రాష్ట్ర జాబితాకి తిరిగి మార్చాలిఈ కార్యక్రములో విద్యాపరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారుఅనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ మతి రాజకుమారి గారికిడిమాండ్ లు తో కూడిన వినతి పత్రమును అందించారు. మేకల సుబ్బారావు ప్రదాన కార్యదర్శి గుంటూరు

## నేటి నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు



న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఆగస్టు 11 వరకు కొనసాగనున్నాయి. మణిపూర్ ఘర్షణలు, దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, ధరలు పెరుగుదల, నిరుద్యోగం, ఢిల్లీ ఆర్డినెన్స్, అదానీ–హిండెన్‌బర్గ్ అంశంపై జేపీసీతో విచారణ వంటి అంశాలపై మోదీ సర్కారును నిలదీసేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి. విపక్షాల ఆరోపణలను తిప్పికొట్టేందుకు అధికార పక్షం వ్యూహాలకు పదునుపెట్టింది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ ఓటమే లక్ష్యంగా 26 ప్రతిపక్ష పార్టీలు రెండు రోజుల పాటు బెంగళూరులో సమాలోచనలు జరిపిన విషయం తెలిసిందే. తమ కూటమికి ఇండియా అనే పేరును ఖరారు చేశాయి. విపక్షాలకు పోటీగా అధికార బీజేపీ కూడా ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమావేశాన్ని నిర్వహించింది. ఈ క్రమంలో వర్షాకాల సమావేశాలు వాడీవేడిగా జరుగనున్నాయి. ప్రతిపక్షాల ఐక్యతకు ఈ సమావేశాలు తొలి పరీక్షగా నిలువనున్నాయి.పార్లమెంట్ సమావేశాలకు ముందు కేంద్రం బుధవారం బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశాన్ని నిర్వహించింది. మణిపూర్ ఘర్షణలపై పార్లమెంట్‌లో చర్చ జరుగాలని ఈ సందర్భంగా ప్రతిపక్షాలు కోరాయి. చర్చకు సిద్ధంగా ఉన్నట్టు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ తెలిపారు. ఢిల్లీలో అధికారాలపై పరిధిపై కేంద్రం జారీచేసిన అర్డినెన్స్‌పైనా సమావేశంలో చర్చ జరిగింది. గవర్నర్ల వ్యవస్థ ద్వారా దేశ సమాఖ్య నిర్మాణానికి కేంద్రం తూట్లు పొడుస్తున్నదని ప్రతిపక్షాలు ఆరోపించాయి. మణిపూర్ ఘర్షణలు, బాలాసోర్ రైలు ప్రమాదం, పీఎంఎల్ఏ పరిధిలోకి జీఎస్‌టీఎన్ తీసుకురావడం వంటి అంశాలను పార్లమెంట్‌లో లేవనెత్తనున్నట్టు కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ తెలిపారు. అదానీ–హిండెన్‌బర్గ్ అంశంపైనా చర్చకు పట్టుబడుతామన్నారు.

పార్లమెంట్ ముందుకు 21 బిల్లులు

ఈ పార్లమెంట్ సమావేశాల్లో 21 బిల్లును ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నది. ఇందులో ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లు, డిజిటల్ పర్సనల్ డాటా ప్రొటెక్షన్ బిల్లు వంటి కీలక బిల్లులు ఉన్నాయి. అటవీ సంరక్షణ సవరణ బిల్లు, జనవిశ్వాస్ సవరణ బిల్లు, బయోలాజికల్ డైవర్సిటీ సవరణ బిల్లు, మల్టీ స్టేట్ కోఆపరేటివ్ సొసైటీ సవరణ బిల్లు తదితర బిల్లులను కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుంది.

## అతిధి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**డిఐఈఓ శ్రీధర్ సుమన్**

**జిల్లా వ్యాప్తంగా 61 పోస్టుల భర్తీ**



ఆసిఫాబాద్ జిల్లా జూలై 19 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఆసిఫాబాద్ జిల్లాలోని 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 61అతిధి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి (డిఐఈఓ) శ్రీధర్ సుమన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, ఇంటర్మీడియేట్ కమీషనర్ ఆదేశాల మేరకు దరఖాస్తుదారులు ఈ నెల 24 వ తేదీ సాయంత్రం 5 గం.ల వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయా కళాశాలల్లో ఉన్న జనరల్ సబ్జెక్టులకు గాను పీజీ లో 50 శాతం మార్కుల తో ఉతీర్ణత కలిగిన అభ్యర్థులు అర్హులని, అభ్యర్థులు దరఖాస్తుతో పాటు ఎస్ఎస్ సీ, ఇంటర్,డిగ్రీ, పీజీ ధ్రువపత్రాల జెరాక్స్ కాపిలను జతపరుస్తూ జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ప్రభుత్వ కళాశాలల వారీగా జిల్లాలోని జైనూర్ లో 5, కాగజనగర్ లొ 16, సిర్పూర్ లొ 4, కౌటల లొ 4, బెజ్జూర్ లొ 6,తిర్యా ని లొ 3, దహెగాం లో 5, ఆసిఫాబాద్ లో 6, కెరమేరి లో 4,వాంకిడి లో 4, రెబ్బన లో 4 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. అభ్యర్థుల మెరిట్ ఆధారంగా అతిధి అధ్యాపకుల ఎంపిక ప్రక్రియ ఉంటుందని, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, జాయింట్ కలెక్టర్, ప్రిన్సిపాల్ సభ్యులుగా ఎంపిక నిర్వహించబడుతుందని అన్నారు.కాగజ్ నగర్ మరియు రెబ్బనలో ఒకేషనల్ కోర్సులున్నాయని,ఆయా పోస్టులకు కావల్సిన అర్హతలు తదితర వివరాలు కార్యాలయంలో పొందవచ్చని సూచించారు.

## హ్యూమన్ రైట్స్, పారా సంస్థ వారిచే శిక్షణా కార్యక్రమం ప్రారంభం



మధిర జూలై 19 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు పీపుల్స్ యాక్షన్ ఫర్ రూరల్ అవేకనింగ్ పి ఎ ఆర్ ఎ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక తేళ్ల వసంతయ్య మెమోరియల్ ఉన్నత పాఠశాల యందు హ్యూమన్ రైట్స్ క్లబ్ ఆఫీస్ బాద్యులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఈరోజు ప్రారంభం అయ్యింది. ఈ వర్క్ షాప్ లో విద్యార్థులు నాయకత్వపు లక్షణాలు, జెండర్ ఈక్వాలిటీ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు మరియు మానవ హక్కులపై అవగాహన పొందుతారు. ఈ కార్యక్రమానికి ఏపీ స్టేట్ కోఆర్డినేటర్ రమేష్ తారీట్ల మాట్లాడుతూ బాలల భద్రతే అన్నిటికన్నా ముఖ్యమని తెలియజేస్తూ చదువుతో పాటు లీడర్షిప్ కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీవీఎం పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం సాధం వెంకటేశ్వరరావు మరియు టీఎస్ స్టేట్ కోఆర్డినేటర్ నగేష్, జిల్లా పారా టీం లీడర్ సౌజన్య తోటపల్లి , టీమ్ మెంబర్ కటారపు ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మధిర, ఎర్రుపాలెం మండలాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు పి ఎ ఆర్ ఏ ఎం. ఈ కోఆర్డినేటర్ అంబేద్కర్ సోడబత్తిన పర్యవేక్షణ చేసారు.

## మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు.

**ఖమ్మం ఎక్సైజ్ సహాయక కమీషనర్ గణేష్**




మధిర రూరల్ జూలై 19 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడుప్రజలు మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని ఖమ్మం ఎక్సైజ్ సహాయక కమీషనర్ గణేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని జిలుగుమాడు లో ఉన్న చేయూత మత్తు పదార్థాల నిరోధక కార్యాలయం వద్ద నుండి ప్రజలకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా గణేష్ గారు మాట్లాడుతూ... మత్తు పదార్థాలు తీసుకోవటం ద్వారా ఆరోగ్యం చెడిపోవటమే కాకుండా కుటుంబ కలహాలు రావటానికి అవకాశం ఉందన్నారు. మీ పిల్లల బంగారు భవిష్యత్ కోసం వాటికి దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు ఎవరైనా తీసుకున్నా, విక్రయించినా పీడీ యాక్ట్, జిల్లా బహిష్కరణ తదితర కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధిర ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఎస్సైలు చంద్రశేఖర్, శార్వాణి కానిస్టేబుళ్లు గోపయ్య , ముస్తఫా పాల్గొన్నారు.

# జిల్లాలోని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**యువ నాయకుడు ఆవిడపు ప్రణయ్**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సురేష్ చారి, జూలై 19) : జిల్లాలోని విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని యువ నాయకుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లాలోని సిర్పూర్ (యు) మండలంలోని పలు విద్యా సంస్థలను సందర్శించి, మోడల్ స్కూల్, ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆవిడపు ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్య రంగ సమస్యలతో పాటు, కేబీ ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యు), లింగాపూర్, మండలాల్లోని విద్యాసంస్థలను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్, లను విడుదల చేయాలన్నారు. వెనుకబడిన సిర్పూర్ (యు), లింగాపూర్, మండలాల్లో ప్రత్యేక ప్రభుత్వ విద్యా సంస్థలను ఏర్పాటుచేసి, గిరిజన పిల్లల అభివృద్ధికి పెద్దపీట వెయ్యాలన్నారు. ప్రతి మండలానికి ఒక మోడల్ స్కూల్, మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకులం తో పాటు, రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గడ్డల ప్రణయ్ కుమార్, కార్తీక్, తరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతపై నేర సమీక్ష సమావేశం

**జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్.. పోలీస్ అధికారులకు రివార్డులు**






ఆసిఫాబాద్ జిల్లా జూలై 19 (ప్రజాపాలన,ప్రతినిధి) : నేరాలను నియంత్రించేందుకు,సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తూ నేరస్తులకు శిక్షపడేలా చూడాలని జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ అన్నారు. బుధవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ముఖ్య అధికారులతో శాంతిభద్రతపై నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ పరిశోధనతో సమగ్ర విచారణ చేపట్టి నేరాల నియంత్రణ చేసి చట్టపరంగా సమగ్ర సాక్షాదారాలతో నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ముఖ్యంగా జనవరి 2023 నుండి జూన్, ఆరు నెలల వరకు జరిగిన నేరాలు, కేసుల గురించి సమావేశం నిర్వహించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి కృషిచేసి, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. ప్రోయాక్టివ్ (క్రియాశీలకం), ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాలతో విధులు నిర్వహించాలన్నారు.ఇటీవల సీఎం కేసీఆర్ జిల్లాకు వచ్చిన నేపథ్యంలో పోలీస్ బందోబస్తులు ఉత్తమంగా విధులు నిర్వహించినందుకు జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు రివార్డులు అందించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఎస్పి లు శ్రీనివాస్, కరుణాకర్, సిఐ లు, ఎస్ఐలు, డిపిఓ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి



బోనకల్, జూలై 19 ప్రజాపాలన ప్రతినిధి:మండల పరిధిలోని పంచాయతీ కార్మికులు న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని గత 14 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే.కార్మికులు చేస్తున్న దీక్షకు మండలంలోని ప్రజాప్రతినిధులు పలు సంఘాల నాయకులు వారి సమ్మెకు సంఘీభావం తెలిపి,భోజనం ఖర్చుల నిమిత్తం విరాళాలు ఇవ్వడం జరిగింది.బుధవారం స్థానిక ఎస్ ఆర్ గార్డెన్ లో అఖిలపక్ష నాయకులు పాల్గొని వారి యొక్క న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని కోరడం జరిగింది.అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న రావినూతల గ్రామ మాజీ సర్పంచ్ షేక్ వజీర్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులను ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందని,వారు కోరేటువంటి ప్రతిదీ న్యాయమైన డిమాండ్ అని మాజీ సర్పంచ్ వజీర్ అన్నారు. పంచాయతీ కార్మికులు చేసే పనిని వారు గడిపేటువంటి జీవితాన్ని ఒక్కరోజు ముఖ్యమంత్రినీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రిని ఒకరోజు గ్రామంలో తిరిగి వారి చేసేటువంటి పనులను చూస్తే వారి బాధలు ఏంటో కష్టాలు ఏంటో తెలుస్తాయని తెలియజేశారు. కావున వెంటనే పంచాయతీని కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.

# వర్షంలో సమ్మెలో పాల్గొన్న గ్రామపంచాయతీ కార్మికులు.. :సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



చేవెళ్ల జులై19,( ప్రజా పాలన):చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 14వ రోజుకు చేరుకుందిఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ రెండు రోజులుగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సమ్మెలో పాల్గొన్న గ్రామపంచాయతీ కార్మికులను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు ప్రభుత్వంపై పోరాటం చేస్తూ తమ హక్కుల సాధన కోసం కృషి చేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు మున్సిపల్ కార్మికుల మాదిరిగా వేతనాలు పెంచాలని ఈఎస్ఐ పిఎఫ్ కల్పించాలని అన్నారు గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, 51 జీవో రద్దు చేయాలని, మల్టీపర్పస్ వర్క్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ మొయినాబాద్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, సుధాకర్, మాణిక్యం గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు..

# మత్స్యశాఖ ఆధ్వర్యంలో వాహనాల పంపిణీకి దరఖాస్తుల స్వీకరణ: జిల్లా మత్స్యశాఖ అధికారి డి. సత్యనారాయణ

మంచిర్యాల బ్యూరో, జూలై 19, ప్రజాపాలన : ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో వాహనాల పంపిణీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి డి. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో చేపల పరిశ్రమకు సంబంధించి వివిధ అంశాలు రాయితీతో కొత్త చేపల చెరువుల నిర్మాణం, మంచినీటి చేపల హెచరీ ఇవ్వడం జరుగుతుందని, జీవనోపాధికి ఉపయోగపడే విధంగా మొబైల్ క్యాంటీన్ ద్వారా విక్రయించడానికి నాలుగు చక్రాల వాహనం, మూడు చక్రాల వాహనాలు రాయితీపై మంజూరు చేయడం జరుగుతుందని, మత్స్యశాఖ మత్స్య సంఘాల స్యులు, ఆసక్తి గల వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఎస్.సి., ఎస్.టి., మహిళలకు 60శాతం, సాధారణ కేటిగిరి వారికి 40 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందని, నాలుగు చక్రాల వాహనం కేటగిరిలో టాటా, మహింద్రా, అశోక్ లేలాండ్ సంస్థల వాహనాలు అందుబాటులో ఉన్నాయని, మూడు చక్రాల వాహనం ఐస్ బాక్స్ మహింద్రా, పియజియో కంపెనీ అందుబాటులో ఉన్నాయని, ముందస్తు దరఖాస్తు చేసుకున్న వారికి వాహనాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు కొరకు అభ్యర్థి ఆధార్, బ్యాంక్ ఖాతా పుస్తకం, అర్హత గల డ్రైవింగ్ లైసెన్స్, ప్రాజెక్టు రిపోర్టు, ఫొటో దరఖాస్తుతో జత చేసి జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో సమర్పించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# నిర్మల్ పట్టణం లో విస్తృతంగా పర్యటించిన జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి



మంచిర్యాల బ్యూరో, నిర్మల్, జూలై 19, ప్రజాపాలన:నిర్మల్ పట్టణం లో జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి బుధవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణం లో నిర్మించనున్న ఇంటిగ్రెటెడ్ మార్కెట్ స్థల సేకరణ, వైకుంఠ ధామం నిర్మాణం పనులు, సోఫినగర్ లోని విజయడైరీ ఫామ్, తేనే శుద్ధి, గిరి నబ్బుల తయారీ కర్మాగారములను పరిశీలించారు. మొదట పట్టణం లో నిర్మించబోయే ఇంటిగ్రెటెడ్ మార్కెట్ స్థల సేకరణ కొరకు దాదాపు 3 ఎకరాలు ఉన్న తాహశీల్దార్ ,ఆర్ అండ్ బి, కార్యాలయాలను తీసేసి ఇంటిగ్రెటెడ్ మార్కెట్ నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించారు.వైకుంఠ ధామం నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం సోఫినగర్ లోని విజయ డైరీ ఫామ్, చుట్టుప్రక్కల గల ఖాళీ ప్రదేశాలను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర గిరిజన సంస్థ ద్వారా గిరి సబ్బుల తయారీ కర్మాగారము తేనే శుద్ధి కర్మాగారము ను పరిశీలించి అక్కడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి..:యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్..




తల్లాడ, జులై 19 (ప్రజా పాలన న్యూస్):ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీకాంత్ మాట్లాడుతూ జీవితకాలం ప్రభుత్వానికి సేవ చేసే ఉద్యోగులకు పదవీవిరమణ అనంతరం పెన్షన్ లేకుండా పోవడం ,ఒక్కరోజు పదవిని అనుభవించినా రాజకీయనాయకులకు పెన్షన్ ఇవ్వడం సరికాదన్నారు.ఇటువంటి సిపిఎస్ ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలన్నారు. అనంతరం మండల అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు . ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీహరి, రమేష్, కమల ,శ్రీనివాసరెడ్డి లాలు ,కమలాకర్రెడ్డి ,వెంకట్ ,మైసయ్య ,బలరామిరెడ్డి పాల్గొన్నారు .

# నులి పురుగుల దినోత్సవం విజయవంతం చేయాలి

**జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి.**



మంచిర్యాల బ్యూరో, నిర్మల్, జూలై 19, ప్రజాపాలన: నులి పురుగుల దినోత్సవం విజయవంతం చేయాలని జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి అన్నారు. బుధవారం సమికృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నులి పురుగుల నివారణ కార్యక్రమం యొక్క బ్యానర్ ను జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 1-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను మింగించాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఇతర లైన్ డిపార్ట్మెంట్స్ అన్ని సమన్వయంతో పనిచేసి పిల్లలందరు మాత్రలు మింగే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ దన్ రాజ్ కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ జిల్లా విస్తరణ, మీడియా అధికారి బారె రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


**PADMAVATHI CO-OPERATIVE URBAN BANK LIMITED (T.A. 1454)**
H.No.4-3-188 & 189, First Floor, Hill Street, Mahankali Street, Secunderabad-500 003,
Ph: 040-2789 6789, 2781 0234; E-mail:care@padmavathibank.com
**EXTENSION COUNTER:**
St. Domnics High School, Saleemnagar, Malakpet, Hyderabad- 500 036, Ph:040-2455 1407

**BALANCE SHEET AS AT MARCH 31, 2023**

(Amount in Rs)

| S. No. | CAPITAL AND LIABILITIES | Schedule | Current Year 31.03.2023 | Previous Year 31.03.2022 |
|---|---|---|---|---|
| (1) | Capital | 1 | 1,54,11,050 | 1,45,01,850 |
| (2) | Reserve Fund & Other Reserves | 2 | 5,08,51,663 | 4,92,29,940 |
| (3) | Principal/ Subsidiary State Partnership Fund Account | | - | - |
| (4) | Deposits & Other Accounts | 3 | 55,85,12,045 | 53,53,01,177 |
| (5) | Borrowings | 4 | - | - |
| (6) | Bills for Collection Being Bills Receivable as per Contra | | - | - |
| (7) | Securities Receivable as per Contra | | | |
| | i.Repo | | - | |
| | ii.Reverse Repo | | - | - |
| (8) | Overdue Interest Reserve on Loans & Advances (As per Contra) | | 24,94,749 | 15,82,472 |
| (9) | TDS payable | | 4,88,354 | - |
| (10) | Other Liabilities | 5 | 49,18,304 | 34,21,842 |
| (10) | Provisions | | 40,59,361 | 26,67,202 |
| (12) | Profit & Loss | 6 | 62,15,601 | 33,86,964 |
| | **Total** | | **64,29,51,127** | **61,00,91,447** |
| | Contingent Liabilities | 13 | 41,82,442 | 34,79,928 |

(Amount in Rs)

| S. No. | PROPERTY AND ASSETS | Schedule | Current Year 31.03.2023 | Previous Year 31.03.2022 |
|---|---|---|---|---|
| (1) | Cash | 7 | 51,38,753 | 49,99,608 |
| (2) | Balances with other Banks | 8 | 7,10,22,679 | 11,26,51,201 |
| (3) | Money at Call and Short Notice | | - | - |
| (4) | Investments-Govt. Securities | 9 | 10,29,43,350 | 10,19,43,350 |
| (5) | Term deposits with other banks | | 9,15,00.000 | - |
| (6) | Advances | 10 | 35,81,87,319 | 37,84,48,519 |
| (7) | Interest Receivable | | | |
| i. | On Investments | | 53,92,838 | 44,06,239 |
| ii. | On Loans & Advances PA | | - | - |
| iii. | On Loans & Advances (As per Contra) | | 24,94,749 | 15,82,472 |
| (8) | Bills Receivable Being Bills for Collection as per Contra | | - | - |
| (9) | Securities Receivable as per Contra | | | |
| i. | Repo | | | |
| ii. | Reverse Repo | | | |
| (10) | Fixed Assets | 11 | 35,28,587 | 36,55,007 |
| (11) | Other Assets | 12 | 27,42,852 | 24,05,051 |
| | **Total** | | **64,29,51,127** | **61,00,91,447** |
| | Contra-off balance sheet items | 13 | 41,82,442 | 34,79,928 |

**PROFIT & LOSS ACCOUNT FOR THE YEAR ENDED MARCH 31, 2023**

(Amount in Rs)

| S. No. | EXPENDITURE | Schedule | Current Year 2022-23 | Previous Year 2021-22 |
|---|---|---|---|---|
| 1) | Interest on Deposits, Borrowings etc. | | 3,24,33,414 | 3,09,72,943 |
| 2) | Salaries and Allowances, Provident Fund | | 72,74,004 | 67,27,219 |
| 3) | Directors' and local committee members' fees | | 20,94,000 | 20,66,000 |
| 4) | Rent, Taxes, Insurance, Lighting, etc. | | 11,19,730 | 10,52,113 |
| 5) | Law Charges | | | |
| 6) | Postage, Telegram and Telephone charges | | 1,63,464 | 89,781 |
| 7) | Auditor's fees | | 1,14,450 | 70,800 |
| 8) | Depreciation on and repair to property | | 12,18,144 | 10,98,832 |
| 9) | Stationery, printing and advertisement, etc. | | 1,82,644 | 66,843 |
| 10) | Loss from sale of or dealing with non-banking assets | | | |
| 11) | Other Expenditure - (Sch-14) | 14 | 26,62,089 | 21,61,932 |
| 12) | Provisions- (Sch-15) | 15 | 13,92,159 | 13,83,928 |
| 13) | Income-Tax Expenses: | | | |
| | i) Current Tax | | 19,00,000 | 15,56,005 |
| | ii) Deferred Tax | | (19.682) | (65,456) |
| | **TOTAL (B)** | | **5,05,34,416** | **4,71,80,940** |
| 14) | **Net Profit carried to Balance Sheet** | | **62,15,601** | **33,86,964** |

(Amount in Rs)

| S. No. | INCOME | Schedule | Current Year 2022-23 | Previous Year 2021-22 |
|---|---|---|---|---|
| 1) | Interest & Discount | | 5,43,55,955 | 4,83,11,016 |
| 2) | Commission | | 1,91,798 | 88,194 |
| 3) | Exchange and Brokerage | | - | - |
| 4) | Profit on Sale of Securities (Net) | | - | - |
| 5) | Other Receipts | | | |
| | i) Processing Fees | | 11,72,816 | 15,43,373 |
| | ii) Service Charges | | 4,96,695 | 3,19,444 |
| | iii) Miscellaneous Income | | 5,32,753 | 3,05,877 |
| 6) | Excess Provision of earlier years written back | | - | - |
| 7) | Bad Debts earlier written off, now recovered | - | - | |
| 8) | Excess Provision for Restructured Assets reversed | | - | - |
| 9) | Provision towards a/c under Covid Framework reversed | | - | - |
| | **Total (A)** | | **5,67,50,017** | **5,05,67,904** |

As per report of even date
For **D. Siva Nageswara Rao & Co.,Chartered Accountants**
Firm Regn. No.007162S
Sd/-
**K. Leela Krishna Mohana Rao, Partner ,**
**Membership No. 127422**

**Place: Hyderabad**
**Date: 25-06-2023**

| Sd/- | Sd/- | Sd/- | Sd/- |
|---|---|---|---|
| Sri C. Venkateshwar Rao | Sri K.Mohan Kumar | CA K.V.R.Anjaneyulu | Sri V.Suryanarayana |
| Chairman | Vice Chairman | Director | C.E.O |

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**గురువారం 20, జులై 2023**

## ఉమ్మడి పౌర స్మృతి - ఎన్నికలే లక్ష్యం

ఉమ్మడి పౌర స్మృతి (యుసిసి) అమలు చేస్తామంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేసిన ప్రకటన పూర్తిగా రాజకీయపూరితమైనది. ఏ వర్గానికి చెందినవారైనా సరే... ప్రజలు ఎదుర్కొంటున్న... ప్రతికూలతను, గురవుతున్న నిర్లక్ష్యాన్ని పరిష్కరించడం దీని లక్ష్యం కాదు. మహిళలు ఎదుర్కొంటున్న 'వివక్ష'ను అంతం చేయడం ఈ ప్రకటన ఉద్దేశం కాదు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించేందుకుగాను మెజారిటీ వర్గ వాదాన్ని బుజ్జగించడమే మోడీ లక్ష్యం. 2014లో ఏర్పడిన మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ప్రణాళికతో పనిచేస్తోంది. అమెరికా సామ్రాజ్యవాదం, జాతీయ కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. ఇది చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల కార్మికులు, రైతులు, నిరుద్యోగ యువత అసంతృప్తితో ఉన్నారు. వీటన్నింటిని అధిగమించేందుకు మత ఘర్షణలు సృష్టించి ప్రజల దృష్టిని మళ్లించాలన్నది మోడీ ప్రభుత్వ వ్యూహం. అయోధ్యలో రామ మందిర నిర్మాణం, కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా, రాష్ట్ర హోదా తొలగింపు, పౌరసత్వ సవరణ చట్టం, మత మార్పిడి నిషేధ చట్టం, ఘర్ వాపసీ, గోరక్ష, హిజాబ్ వివాదం, లవ్ జిహాద్ వివాదం, మత ఘర్షణలు...మొదలైనవన్నీ లౌకిక భారతదేశాన్ని 'హిందూ' రాష్ట్రంగా మార్చాలనే ఆర్ఎస్ఎస్ పథకంలో భాగమే. ఇన్ని చేసినా 2024లో గెలుస్తారన్న గ్యారెంటీ లేదు. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల ఎన్నికల్లోనూ, ఢిల్లీ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ బిజెపి పరాజయం పాలైంది. ప్రతిపక్ష లౌకిక పార్టీలు ఐక్యత వైపు వెళ్లడం కూడా వారిని కలవరపెడుతున్నది. ఈ నేపథ్యంలో 'యూనిఫాం సివిల్ కోడ్'ను తెరపైకి తెచ్చారు. ఈశాన్య రాష్ట్రాల్లోని బిజెపి ఫ్రంట్ లోని కొన్ని గిరిజన పార్టీలు ఉమ్మడి పౌర స్మృతిపై వ్యతిరేకత వ్యక్తం చేశాయి. దళితులు, షెడ్యూల్డ్ కులాలవారు కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. యుసిసి కి వ్యతిరేకంగా ముస్లిం, క్రైస్తవ తదితర మత సంఘాలు కూడా ముందుకు వచ్చాయి. అంతే, ఈశాన్య రాష్ట్రాలలోని గిరిజనులు, క్రైస్తవులను యుసిసి నుంచి మినహాయిస్తామని అమిత్ షా ప్రకటించారు. 'ఒకే దేశం, ఒకే ప్రజ, ఒకే చట్టం' అని చెబుతున్న సంఘ్ పరివార్ కేవలం ముస్లింలను లక్ష్యంగా చేసుకునే ఆయుధంగా యుసిసిని బయటికి తీసినట్లు దీనినిబట్టి స్పష్టమవుతోంది. మత విశ్వాసాలు, సామాజిక నిర్మాణం, జీవనశైలి, సాంస్కృతిక భేదాలు వంటి వివిధ అంశాల ఆధారంగా వ్యక్తిగత చట్టాలు నిర్ణయించబడతాయి. ప్రభుత్వం రూపొందించిన చట్టాలు, వ్యక్తిగత చట్టాలు, హక్కులు కుటుంబ సంబంధాలకు సంబంధించి నిర్ణయించబడతాయి. ప్రతి మతానికి తనకంటూ ప్రత్యేకమైన సాంస్కృతిక అంశాలు, హక్కులు ఉంటాయి. అవసరాన్ని బట్టి అందులో మార్పులు చేసేందుకు ఆయా సంఘాల నుంచే చొరవ వచ్చేలా చూడడం అభిలషణీయం. వారసత్వ చట్టం-1925, ప్రత్యేక వివాహ చట్టం-1954 సాధారణ చట్టాలను నిర్వీర్యం చేసేందుకు...లవ్ జిహాద్‌ను నిరోధించే పేరుతో బిజెపి పాలనలో వున్న రాష్ట్ర ప్రభుత్వాలు...మతాంతర వివాహాలను అడ్డుకుంటున్నాయి. ఇది ప్రత్యేక వివాహ చట్టాన్ని తోసిపుచ్చడమే. దేశంలో స్థానికంగా వివిధ వ్యక్తిగత చట్టాలు ఉన్నాయి. కేరళలో 1975లో హిందూ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మారిపోయింది. ముస్లిం వివాహాలు, విడాకుల నమోదు అవసరమని చెప్పే చట్టాలు బెంగాల్, బీహార్, ఒడిశా, జార?ండ్ రాష్ట్రాలలో వున్నాయి. కాశ్మీరీ ముస్లింలకు 'దత్తత' హక్కు ఉంది. భారతదేశంలో, ముస్లింలకు మాత్రమే కాకుండా హిందువులు, జైనులు, బౌద్ధులు, సిక్కులు, పార్సీలు, యూదులకు కూడా ప్రత్యేక వ్యక్తిగత చట్టాలు ఉన్నాయి. ఎవరికి ఏ వ్యక్తిగత చట్టం వర్తిస్తుందనేది మతపరమైన గుర్తింపు నిర్ణయిస్తుంది. ప్రత్యేక వివాహ చట్టం-1954 ప్రకారం హిందూ కమ్యూనిటీకి చెందిన స్త్రీ పురుషులు వివాహం చేసుకున్నప్పటికీ, వారికి హిందూ వ్యక్తిగత చట్టం వర్తిస్తుంది. అయితే, ప్రత్యేక వివాహ చట్టం కింద వివాహం చేసుకున్న ముస్లింలకు ముస్లిం వ్యక్తిగత చట్టం వర్తించదు. 'ఏకీకరణ' కంటే దేశ 'సమైక్యత' ముఖ్యం. భిన్నత్వంలో ఏకత్వం అనే భావనను మన దేశం సమర్థించింది. సాంస్కృతిక గుర్తింపు హక్కు సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుతుంది. సాంస్కృతిక వైవిధ్యాన్ని స్వీకరించే సహనశీలత భారతీయ సమాజంలో వుంది. సంఘ్ పరివార్ అంటే చెప్పిన సూత్రాలను ఏ మాత్రం స్వీకరించడానికి సిద్ధంగా లేని వారు. ముస్లింల రక్షణ గురించి ప్రస్తావిస్తూ మోడీ మొసలి కన్నీరు కారుస్తున్నారు. పార్లమెంటు ఆమోదించిన 'ట్రిపుల్ తలాక్ నిషేధ చట్టాన్ని' సమర్థిస్తూ మోడీ ఈ వాదన చేస్తున్నారు. తలాక్ చెప్పి విడాకులిచ్చే భర్తను ట్రిపుల్ తలాక్ చట్టం ప్రకారం జైలుకు పంపుతారు. భర్త జైల్లో వుంటే విడాకుల తర్వాత ఆమెకు భరణం ఎవరిస్తారు? ముస్లింలు అనాగరికులు అని ప్రచారం చేయడమే మోడీ ఉద్దేశం. లా కమిషన్ నివేదిక-2018 వ్యక్తిగత చట్టాలను సంస్కరించాలని చెప్పింది. కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా ఏ కమ్యూనిటీ సంస్థతోనైనా చర్చించిందా? భిన్నత్వాలు కలబోసిన ఈ భారతదేశంలో ఏకాభిప్రాయం లేకుండా కేవలం చట్టం ద్వారా మాత్రమే ఏదీ పరిష్కరించబడదు. మోడీ పాలనలో ఇలాంటి అనుచితమైన చర్యలు ఎన్నో ఉంటాయి. వీటన్నింటి ఉద్దేశ్యం "మహిళా రక్షణ" కాదు. కేవలం రాజకీయ ప్రయోజనమే. భారత రాజ్యాంగం దేశంలో అనేక పర్సనల్ చట్టాలకు చట్టబద్ధత కల్పించిన విషయాన్ని మోడీ మరచిపోయారు. తాను ప్రధానమంత్రి అయినప్పటికీ మోడీ ప్రజలను రాజ్యాంగం ప్రకారం చూడరు. ఆర్ఎస్ఎస్ దృష్టి కోణం నుంచే చూస్తారు. అందువల్లే, దేశం మీద ఉమ్మడి పౌర స్మృతిని రుద్దడం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ఆయనకు ఫికర్ లేదు. మోడీ ప్రభుత్వం ముస్లింలను టార్గెట్ చేస్తోంది. ఇటువంటి చర్యలు ముస్లింలలో 'ఉగ్రవాదాన్ని' రెచ్చగొట్టే సంస్థలకు ఊపునిస్తాయి. 'సేవ్ ఇస్లాం' వంటి ఉద్వేగభరితమైన నినాదాలతో ఉద్రేకాలను రెచ్చగొట్టేందుకు మత మౌఢ్య శక్తులకు ఊతమిస్తుంది. లౌకిక ఉద్యమాల్లో చేరి, తమ మత విశ్వాసాలను, గుర్తింపును కాపాడుకునే వైఖరి తీసుకునే వారిని బలహీనపరుస్తుంది. అంతేగాక సమాజంలో సమయానుకూల మార్పులు కోరుకునే సమూహాన్ని బలహీనపరుస్తాయి. హిందూత్వ మతోన్మాద శక్తులు సరిగ్గా దీనినే కోరుకుంటున్నాయి. 'ఉగ్రవాదం' పేరుతో ముస్లింలను అణిచివేసేందుకు ఇదొక సాకుగా వుంటుంది. ఆర్ఎస్ఎస్ నుంచి వస్తున్న 'అతివాద హిందుత్వ' ముప్పుపై కాంగ్రెస్ జాతీయ నాయకత్వం స్పష్టమైన వైఖరిని అవలంభించడం లేదు. బాబ్రీ మసీదు విషయంలోనూ ఇలాగే వ్యవహరించింది. యుసిసి బిల్లు పార్లమెంటుకు వచ్చిన తర్వాత దానిమీద వ్యాఖ్యానించవచ్చన్న కాంగ్రెస్ వైఖరి మోసపూరితమైనది. రాజ్యాంగ ఆదేశిక సూత్రాలలో "ఉమ్మడి పౌర స్మృతి" మాత్రమే కాదు. శ్రామికులకు జీవనోపాధి కల్పించడం, ఒకే ప్రాంతంలో సంపద కేంద్రీకరణ కాకుండా చూడడం, పరిశ్రమల నిర్వహణలో కార్మికుల భాగస్వామ్యం వంటి అంశాలు కూడా ఉన్నాయి. వాటిలో ఏ ఒక్కటి అమలు చేయడానికి ఆసక్తి చూపని మోడీ ప్రభుత్వం...హిందూ-ముస్లిం విభజనను సృష్టించి మతపరమైన విభజనలను ఓట్లుగా మార్చుకోవడానికి యుసిసి ని ముందుకు తెచ్చింది. 2019 ఎన్నికల వేళ పుల్వామా ఉగ్రదాడిని బిజెపి ప్రధాన ప్రచార అంశంగా చేసుకుంది. ఉగ్రదాడికి పాకిస్తాన్ మద్దతు ఇచ్చిందని, ఆ దేశంపై సర్జికల్ దాడుల ద్వారా ప్రతీకారం తీర్చుకున్నట్లు ప్రభుత్వం చెప్పుకుంది. దీంతో ఉద్వేగానికి లోనైన ఓ వర్గం ప్రజలు పడిన కష్టాలను మరిచిపోయి బిజెపి కి పట్టం కట్టారు. 2024లో కూడా మోడీ అదే వ్యూహాన్ని ప్రయోగిస్తున్నారు. మెజారిటీ మతాన్ని రెచ్చగొట్టడమే వారి లక్ష్యం.

# రాజ్యాంగ రచనా కమిటీలో ఏకైక దళిత మహిళా నేత దాక్షాయిని వేలాయుధన్




స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే సరికొత్త అధ్యాయం, విశిష్ట రాజ్యాంగ నిర్మాణంలో పాల్గొన్న ఏకైక అస్పృశ్య కులాల మహిళా ప్రతినిధి దాక్షాయిణీ వేలాయుధన్. విద్యావంతురాలు,

స్వతంత్ర దేశ నిర్మాణంలో రాజ్యాంగరచనా నిర్మాణ కమిటీలో సభ్యులు,జననం, కుటుంబ నేపథ్యం: 'థయ్యితర మాని' కాళ్ల చమూరి కుంజన్ దంపతులకు 1912 జులై 4 న జన్మించారు. ఐదుగురు సంతానంలో దాక్షాయిణి ఆఖరు బిడ్డ. పుట్టిన ఊరు కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్ సంస్థానం తీరంలో చిన్న ద్వీపం 'మూలవూకడ్' దీనినే 'బోల్గట్టి ', వీరిది 'పులయ' అనే అంటరాని కులం. తండ్రి అక్షరాస్యుడు. చిన్నాన్న 'క్రిష్ణేతి' ఉపాధ్యాయుడు,

విద్యాభ్యాసం : కేరళ సమాజంలో వున్న కట్టుబాట్లకు భిన్నంగా 'పైబట్ట' వేసుకునే సత్ సాంప్రదాయానికి, ఆత్మ గౌరవానికి శ్రీకారం చుట్టింది దాక్షాయిణి. అప్పటి వరకూ ఏ అంటరాని సూద్ర కులాల స్త్రీలు పైబట్టలు వేసుకోలేదు. జాకెట్టు కూడా ధరించ కూడదు. అంతేకాదు మరో నీచమైన హిందూ సంస్కృతి కూడవుండేది. అదేమంటే "ఒమ్ముకు పన్ను కట్టడం " అనగా స్త్రీ వక్షోజాల సైజును బట్టి వాటికి పన్ను విధించేవారు. ఇలాంటి దుర్మార్గపు పరిస్థితులను ఎదుర్కొంటూనే దాక్షాయిణిని 'మూలవూకడ్ ' లో సెయింట్ మేరీ పాఠశాలలో చేర్పించారు. ఇలాగే పాఠశాల చదువు ముగిసింది. ఎంతో పట్టుదలతో చదవడం వల్ల కొచ్చిన్ సంస్థానంలోనే 10వ తరగతికి సమాన తరగతిలో ఉత్తీర్ణురాలైన మొట్టమొదటి అమ్మాయిగా చరిత్ర సృష్టించింది

దాక్షాయిణి. కాలేజీ చదువులు :

హై స్కూల్ చదువులో దాక్షాయిణి సాధించిన చక్కని ఫలితాన్ని చూసి తల్లి ఎంత గానో ఉప్పొంగిపోయింది. దాక్షాయిణి. కొచ్చి ఎర్నాకుళం లోని మహారాజా కాలేజీ. ఇది మద్రాస్ విశ్వ విద్యాలయం కు అనుబంధంగా ఉండేది. ఈ కాలేజీలో డిగ్రీ కోర్సు చేరడం, అదీగాక సైన్స్ లో బి. ఎస్సి కెమిస్ట్రీ కోర్సు. ముఖ్యంగా చెప్పాలంటే ఆ కాలేజీ లో బి. ఎస్సి, కెమిస్ట్రీ లో చేరిన ఏకైక మహిళనే గాకుండా, మొట్టమొదటి సూద్ర కులం మహిళ కూడా కావడం ఓ విశేషం. "హయ్యర్ సెకండ్ క్లాస్ "లో ఉత్తీర్ణత సాధించింది. అది 1935 లో యావత్ భారత దేశంలోనే అస్పృశ్య కులాలకు చెందిన మహిళ గ్రాడ్యుయేట్ కాగలిగింది.

ఉపాధ్యాయురాలిగా : భారతదేశంలోనే దాక్షాయిణి తలి మహిళా డిగ్రీ హోల్డర్ గనుక 1935 లోనే ఉద్యోగానికి ప్రయత్నం చేయగా, టీచర్ గా వచ్చింది "పెరింగంతిక్కర " లో ఉద్యోగం వచ్చింది. అక్కడ భక్తి ఉద్యమ కారుడు శ్రీనారాయణ గురు కులం 'ఈళవలు' బాగా చైతన్యం అవుతున్న రోజులు గనుక ఆ గ్రామంలో తనకు ఎలాంటి ఇబ్బంది ఎదురు కాలేదు. ఈళవ కులం వారింట్లో అద్దెఇల్లు ఇచ్చారు.

వివాహం : 1940లో గాంధీ సేవాశ్రమం సందర్శించింది దాక్షాయిణి. వివిధ అంశాలపై గాంధీతో చర్చించి వారి విధానాలకు ఆకర్షితు రాలైంది. గాంధీ సమక్షంలోనే 06-09-1940 లోనే గాంధీ పరుచూరి శాస్త్రి పురోహితుడుగా వేలాయుధన్ తో దాక్షాయిణి వివాహం.

రాజకీయ ఆలోచనలు : దాక్షాయిణి తనకు అన్న వరసైన పులయ హక్కుల పోరాట నాయకుడు కే.పీ.వల్లోలన్ 1931లో కొచ్చిన్ శాసన మండలికి ఎన్నికైన స్ఫూర్తితో, తాను కూడా శాసన మండలిలోకి వెళ్లి, అన్నలాగే అస్పృశ్యుల కోసం పోరాడ వచ్చని నిర్ణయించు కుంది.

రాజకీయాలలోకి : అప్పుడే 1945 లో కొచ్చిన్ ప్రభుత్వం నిమ్నకులాల నుండీ ఒకరిని నామినేట్ చెసే ప్రతిపాదనలో వున్న విషయం తెలుసుకున్న దాక్షాయిణి ఈ అవకాశం తనకు వచ్చేలాగ చేసుకోవాలనుకుంది. అందుకే అప్పటి మంత్రి ఏ.ఆర్. మీనన్ తో మాట్లాడి తనకీ అవకాశం ఇవ్వమని వారిని విజ్ఞప్తి చేయగా సరేనన్నాడు, కొచ్చిన్ శాసన మండలికి నామినేట్ అయ్యింది. ఇదే దాక్షాయిణికి రాజకీయాలలో తలి అడుగు. 1945 ఆగస్టు 2న కొచ్చిన్ శాసన మండలిలో తలి ప్రసంగం:



దళితులకు కేటాయించిన నిధులు తగ్గిపోతున్నాయని నిలదీసింది- పంచాయతీ, మున్సిపాలిటీ లలో దళితుల జనాభా నిష్పత్తి ప్రకారం వారికి స్థానాలు రిజర్వు చేయాలి అంటరానితనం నిషేదించాలి సంక్షేమ పథకాలు అమలు చేయాలి అంటరానితనం నిషేధించకుండా దళితులను హరిజనులని పిలిచినా కుక్కని, నేపొలియన్ అని పిలిచినా తేడా ఏమీ లేదన్నార1946లో మద్రాస్ ప్రెసిడెన్సీ నుండీ 'రాజ్యాంగ రచనా సభ'కు ఎన్నికైంది. ఈ ఎన్నికే ఓ సరికత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది. రాజ్యాంగ రచనలో పాల్గొన్న ఏకైక న్ని జాతి మహిళ. 1946 జులై 22 న దాక్షాయిణి భారత రాజ్యాంగ రచనా సభసభ్యురాల యింది. 1948లో కేంద్ర శాసన సభలో 'కమిటీ ఆన్ పిటిషన్స్ ' లో సభ్యులు బాల్య వివాహాలు నియంత్రించే చట్టానికి సవరణ ప్రతిపాదించే కమిటీ లో సభ్యులు. రాజ్యాంగ రచనలో పాలుపంచుకునే స్థాయిలో . వీరిలో ఈ సభకు అస్పృశ్య కులాల నుండీ ఎంపికైన ఒకే ఒక్కరు 1946 డిసెంబర్ 9న రాజ్యాంగ రచనా సభ తలి సమావేశం, డిసెంబర్ 11 న రాజ్యాంగ రచనాసభకు డా. బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షులుగా, డిసెంబర్ 14న నెహ్రూ ఈ సభలో "ఎయిమ్స్ ఆబ్జెక్టివ్స్ " కి సంబందించిన తీర్మానం ప్రవేశ పెట్టాడు. కన్ని మార్పులతో ఇదే 'ప్రియాంబుల్ ' గా రూపొందించ బడింది. డిసెంబర్ 19 న దాక్షాయిణి రాజ్యాంగ రచనా సభలో తన తలి ప్రసంగం : ముఖ్యంశాలు -

రాజ్యాంగ సభ కర్తవ్యం గురించి, గణతంత్ర రాజ్యాల నిర్మాణానికి సంబందించి ప్రాచీన భారతీయుల అనుభవాల గురించి ప్రస్తావన రాజ్యాంగం తయారు చేయడం సులభమైన పని, ఎందుకంటే మనకి అనుకరించడానికి చాలా నమూనా లున్నాయి. కానీ ప్రజలు కత్త పునాదుల మీద మలచడానికి ఒక రూపకల్పన వుండే సంయోగ దార్శనికత కావాలి భారత స్వతంత్ర సార్వభౌమ గణతంత్ర రాజ్యం, స్వేచ్ఛా సమాజానికి ప్రణాళిక రచిస్తోంది ప్రజలనుంచే అధికారం వస్తుంది ప్రజాస్వామ్య సాంప్రదాయాలకి సంస్థాధీశులు ఎప్పుడూ వ్యతిరేకమే. భారత గణతంత్ర రాజ్యమైన భారత యూనియన్ లో హరిజనులు సురక్షితంగా వుంటారు.

అణగారిన వర్గాలే రేపటి భారత రిపబ్లికన్ పాలకులు ఆరోజుల్లో దళితుల్లో ఒక వర్గం జాతీయ స్రవంతికి దూరంగా ఉంటున్న విషయం కలచి వేస్తోంది. ఆ వర్గాన్ని కూడా జాతీయ స్రవంతి లోకి ధైర్యంగా నూటిగా పిలువు నిచ్చింది డా..బి.ఆర్.అంబేద్కర్ నిబద్దత సామర్థ్యము, మేధాశక్తి పట్ల అపారమైన గౌరవాన్ని ప్రకటిస్తూనే డా..బి. ఆర్.అంబేద్కర్ జాతీయ శిబిరంలోనే ఉండాలని కోరుకుంటోంది దళితులకు బ్రిటిష్ సామ్రాజ్య వాదులు ఆధారపడ్డ మిత్రులు కాదు. వేర్పాటు వాదాన్ని పట్టుకుని నవ్వులపాలు కాకూడదు మతతత్వమనేది హరిజనులదైనా క్రైస్తవ సిక్కు ముస్లింలదైనా అది జాతీయ వాదానికి వ్యతిరేకం, ఈదేశంలో అణగారిన వర్గాలకు నైతికమైన రక్షణ మాత్రమే నిజమైన భద్రత కల్పించ గలుగుతుంది, బ్రిటిష్ పాలకుల పట్ల తనకు తీవ్రమైన వ్యతిరేకత వుంది హరిజనులు సామాజిక స్థితిని మెరుగు పర్చేందుకు బ్రిటిష్ ప్రభుత్వం ఏం చేసింది? చెప్రాసీలను బట్లర్లను తయారు చేయడం తప్పా హరిజనుల సాంఘిక దౌర్భల్యాలను తలగించేందుకు చట్టం తెచ్చారా? డా. బి. ఆర్. అంబేద్కర్ పట్ల తనకున్న అపారమైన గౌరవం వ్యక్తపరుస్తూ వారిపట్ల తన అభిప్రాయాలను సవినయంగా ఇలా విజ్ఞప్తి చేశారు... ఈదేశంలో జాతీయవాద శక్తులతో చేతులు కలపాలని డా.బి.అంబేద్కర్ కు నన్ను వ్యక్తిగతంగా విజ్ఞప్తి చేయనివ్వండి. హరిజన ప్రజలకు ఆయన ఏకైక నాయకుడు. ఆయన జాతీయ వాద శక్తులకు సహకరిస్తే హరిజనుల విమోచనకు మార్గం సుగమ మౌతుంది. సార్! ఈవిధంగా డా. అంబేద్కర్ ను గౌరవిస్తూనే విభేదించడానికి వెనుకాడ లేదు నెహ్రూ ప్రవేశపెట్టిన ఎయిమ్స్ %డ% ఆబ్జెక్ట్స్ తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరిచారు. హరిజనులు భారత సోషలిస్ట్ రిపబ్లిక్ లోనే స్వేచ్ఛను సాధించుకోగలరు.

మా విముక్తి జాతీయవాద శక్తులతో ఉండటం లోనే వుంది. గాంధీని విప్లవాత్మక పిత ' గా వర్ణించింది వెట్టిచాకిరీ నిర్మూలన, మానవ అక్రమ రవాణా నిషేధం క్లాజును బలపరిచారు బేగర్ పద్ధతులు దేశమంతటా ఉందని గుర్తు చేశారు కులం ఫాసిస్టు వ్యవస్థ. ఆగస్టు 14 అర్ధరాత్రి 11గం. లకు రాజ్యాంగ రచనా సభ ప్రత్యేకంగా సమావేశం. సరిగ్గా 12గం. లకు భారత త్రివర్ణ పతాకం ఎగురవేసే ఘట్టంలో అన్ని సామజిక, విఖ్యాత మహిళలు, వివిధ రంగాల వారు 100 మందితో.. వీరిలో దాక్షాయిణి కూడా.

మరిన్ని విశేషాలు

దాక్షాయిణి..'విడి ' నియోజకవర్గాల సవరణను వ్యతిరేకిస్తూనే నిజమైన హరిజనుల ప్రతినిధులు ఎన్నికౌతారని నేను నమ్మడం లేదన్నారు, హరిజనులకు ఆర్థిక స్వావలంబన రాకుండా ఎవరెన్ని ప్రతిపాదనలు చేసినా, సవరణలు చేసినా ఆ పద్ధతులేవి పనిచేయ వన్నారు. ఆర్థిక పరిపుష్టి వున్నా ఏ కులస్తులైన ఆర్థికంగా మద్దతిచ్చి, తనకు కావలసిన వారిని గెలిపించుకునే అవకాశంవుంది రిజర్వేషన్లు శాశ్వతంగా ఉండాలను కోలేదని, ఉమ్మడి నియోజకవర్గాలు వాటితో పాటు రిజర్వేషన్లు కూడా ఒకరకంగా "విడి ' నియోజకవర్గాలే. 'విడి ' నియోజకవర్గాల చర్చలో అంబేద్కర్ ప్రతిపాదనను ఖండకర్ వ్యతిరేకించారు,ఒక కులానికి మరో కులానికి మధ్య విబేధాలు ఉన్నాయని, అసలు సమస్య గురించి మాట్లాడుతూ 'ఉపకులాల అంశం ' ఇది చాలా క్లిష్టమైన అంశమని, అంతర్గత వివాదం ఉందన్నారు. పెర్సెంటేజీ విధానం వల్ల హరిజనుల్లో అల్పసంఖ్యకులుగా వున్న ఉపకులాలకు తీవ్రంగా నష్టం. రాజ్యాంగ రచనలో ఏవైనా పొరపాట్లు ఉంటే అవి డా.అంబేద్కర్ ఒక్కడితో కాదని సభ్యులదరివీ. రాజ్యాంగ ముసాయిదాను అనుమతిస్తూ దీనిపై విమర్శలు కూడా ఉన్నాయన్నారు. భారతీయ సంస్కృతి మూలాలు విస్మరించడం, జాతీయోధ్యమపిత గాంధీ ఆశయాల్ని ప్రతిఫలించలేదు జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులైన నాయకులు వున్నా, వాళ్ళ ఆశయాలు, ఆదర్శాలు రాజ్యాంగం లో లేవన్నారు కేవలం రాజ్యాంగ నిర్మాణ చర్చల్లోనే కాకుండా కేంద్ర శాసన సభలో కూడా సంధించిన ప్రశ్నలు : 1947 లో సైనికుల సమస్యలు, శరణర్థుల సమస్యలు, ప్రభుత్వం లో వున్న 'సేవక ఉద్యోగులు ' గురించి, రైళ్లలో 3వ తరగతి లేడీస్ కంపార్ట్మెంట్ గురించి..

'హిజ్ ఎక్సెలెన్సీ ' వంటి బ్రిటిష్ బిరుదులు వ్యతిరేకంచారు. పంజాబ్ సరిహద్దుల్లో 'బౌండరి ఫోర్స్ ' పని విధానానికి సంబందించి 1947లో అంబేద్కర్ విధానంపై హరిజనుల అభివృద్ధి గురించి చర్చలు, విమర్శలు హిందువుగా పుట్టి హిందువుగా మరణించను 'అని చెప్పిన వ్యాఖ్యలను డా.బాబూ జగజ్జీవన్ రామ్, ఖండేకర్, యం.సీ.రాజా, మరియు దాక్షయిణిలు విభేదించారు 'విడి ' నియోజకవర్గాలు, విడి గ్రామాలు కోరడం పాకిస్తాన్ డిమాండ్ వంటిదన్నారులేబర్ మినిస్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ పై ప్రశ్నలు సంధించారు, ఫ్యాక్టరీలలో క్యాంటీన్ ల గురించి, అలాగే పని ప్రదేశాలలో ఉమ్మి వేయడం పై పన్నును వ్యతిరేకించారు. 1948 లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై తీవ్రంగా వ్యతిరేకి ఇది బ్రిటిష్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నారు. ఇది స్వతంత్ర భారత దేశపు బడ్జెట్ కానీ స్వరాజ్యానికి బడ్జెట్ కాదు వెట్టి చాకిరీ నిషేధించే బిల్లు కుష్టు రోగులకిచ్చే మందులు గురించి2019లో దాక్షయిణి వేలాయుధన్ దంపతుల పేరిట ప్రభుత్వం అవార్డుల ప్రకటన, ఈ అవార్డు కోసం రెండు కోట్లు కేటాయించింది వామపక్ష ప్రభుత్వం.

చివరగా దాక్షయిణి కుటుంబం గురించి :

భర్త వేలాయుధన్, సంతానం 4 కుమారులు, ఒక కుమార్తె.. డా. మీరా వేలాయుధన్, పరిశోధకురాలు. తన 66ఏళ్ళ సుదీర్ఘ ప్రయాణంలో దాక్షయిణి బాల్యం నుండీ, విద్యార్థి గా, టీచర్ గా, రాజకీయ నేతగా, భార్య గా, తల్లిగా, సంస్కర్తగా, ఉద్యమకారిణి గా విభిన్న బాధ్యతలు పోషించి, విజయాలు సాధించి, అనేక ప్రశంసలు పొంది సార్తకం చేసుకుని, ఆఖరికి కంత అనారోగ్యం కారణంగా 1978 జులై 20 వ తేదీన తుది శ్వాస విడిచారు. కుమార్తె డా. మీరా కృషి వల్లనే దాక్షయిణి జీవితవిషయాలు వెలుగులోకి తెచ్చారు. నా వ్యాస రచనకు ముఖ్య ఆధార గ్రంథమైన 'దాక్షయిణి వేలాయుధన్' చరిత్రను తెనుగించిన 'విజయ విహారం' శ్రీ రమణమూర్తి గారికి నా కృతజ్ఞతలు తెలుపుతూ.. దాక్షయిణి గారి 46వ వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు అర్పిస్తూ....

**దాసన్నగారి కృష్ణమూర్తి**

# పంట వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి



చేవెళ్ల జులై19, (ప్రజాపాలన):రైతుల పంట వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి అన్నారు.బుధవారం చేవెళ్ల మండలంలోని ఆలూరు గ్రామములో జిల్లా వ్యవసాయ అధికారి గీతా రెడ్డి అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ లతో కలిసి పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల పంటల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయవాలని రైతులకు సూచించారు.ఇందులో బాగంగా రైతులకు వివిధ పంటల యాజమాన్య మరియు సస్యరక్షణ గురించి సలహాలు అవగాహన కల్పించారు. అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ అందరూ రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తులసి, వ్యవసాయ విస్తరణ అధికారి రాజేశ్వర్ రెడ్డి మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ విద్యార్థి సమైక్య తెలంగాణ మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా సామల శివతేజ



మంచిర్యాల టౌన్, జూలై 19, ప్రజాపాలన : జాతీయ విద్యార్థి సమైక్య తెలంగాణ మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా పట్టణానికి చెందిన సామల శివతేజ ను నియమిస్తున్నట్లు జాతీయ విద్యార్థి సమైక్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ మంచిర్యాలలో బుధవారం జరిగిన సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సామల శివతేజ మాట్లాడుతూ నా నియమకానికి సహకరించిన జాతీయ విద్యార్థి సమైక్య ఫౌండర్ మార్గదర్శకులు కొండ రామ్మోహన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ నిశాంత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ లకు రాష్ట్ర నాయకులకు జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించినందుకు విద్యారంగ సమస్యల పరిష్కారానికై నిరంతరం పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో అభినయ్ శ్రీరామ్ రంజిత్ ఋషి శ్రీవాస్తవ్ అజయ్ కుమార్ ప్రేమ్ కుమార్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల దీక్షాశిబిరానికి సంఘీభావం తెలిపిన ఓయూ జేఏసీ



మంచిర్యాల టౌన్, జూలై 19, ప్రజాపాలన: చెన్నూర్ నియోజకవర్గం కోటపల్లి మండల కేంద్రం లో గత 14రోజులుగా సమ్మె చేస్తున్న వివిధ గ్రామ పంచాయితీల పారిశుధ్య కార్మికుల దీక్షాశిబిరానికి బుధవారం సంఘీభావం తెలిపిన ఓయూ జేఏసీ చైర్మన్ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ దుర్గం భాస్కర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ సిబ్బందిని పర్మనెంట్ చేసి ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలి అని డిమాండ్ చేశారు. వీరికోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి అన్నారు. కనీస వేతనం రూ.30000 రూపాయలు ఇవ్వాలి విధి నిర్వహణ లో ప్రమాదం జరిగి మరణిస్తే రూ.10 లక్షల నష్ట పరిహారం ప్రభుత్వమే ఇవ్వాలని కోరారు. ఈ న్యాయమైన డిమాండ్ లను వెంటనే పరిష్కారం చేయాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు కలవేన శ్యామ్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆవునూరి రాజ్ కుమార్ మంచిర్యాల జిల్లా విద్యార్థి జెఏసి చైర్మన్ చిప్పకుర్తి శ్రీనివాస్ కాట్రల మల్లయ్య దుర్గం వెంకటస్వామి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి ప్రమాదకరస్థాయిని దాటిన యమునా నది

న్యూఢిల్లీ : ఢిల్లీలో యమునా నది నీటి మట్టం బుధవారం ఉదయం మరోసారి ప్రమాదకరస్థాయిని దాటింది. ఢిల్లీలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో యమునా నదికి వరద పోటెత్తింది. బుధవారం ఉదయం 8 గంటలకు నీటిమట్టం 205.48 మీటర్లకు చేరుకుందని సెంట్రల్ వాటర్ కమిషన్ తెలిపింది. సాయంత్రం 6 గంటల సమయానికి 205.72 మీటర్లకు పెరగవచ్చని అంచనా వేసింది. గతవారం యమునా నది నీటిమట్టం 208.66మీటర్లకి చేరి ఆల్టైం గరిష్టంగా నమోదైన సంగతి తెలిసిందే. గత కొన్ని రోజులుగా తగ్గుముఖం పట్టిన నదీ ప్రవాహం.. మంగళవారం మధ్యాహ్నం నుండి స్వల్పంగా పెరిగింది. మంగళవారం హత్నికుండ్ బ్యారేజీ వద్ద ప్రవాహ రేటు స్వల్పంగా పెరిగి 50,000 నుండి 60,000 క్యూసెక్కులకు చేరింది. బుధవారం ఉదయం 7 గంటల సమయానికి సుమారు 39,000 క్యూసెక్కులకుపడిపోయింది. ఒక క్యూసెక్ అంటే సెకనుకి 28.32 లీటర్లు. జులై 22 వరకు ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఢిల్లీలో కూడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

# మురుగు నీటిలోనే విద్యార్థులు పాఠశాలకు నడక

**ఆర్ అండ్ బి అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తులు చేయాలని గ్రామ ప్రజల ఆవేదన**



బోనకల్ జూలై 19 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలో బోనకల్ నుండి పొద్దుటూరు వెళ్లే ప్రధాన రహదారి నిత్యం రద్దీగా ఉండే గోవిందాపురం ఎల్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి గత రెండు రోజులుగా తరచుగా కురుస్తున్న వర్షాలతో గుంతలలో వర్షపు నీరు నిలిచి, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఇబ్బందికరంగా మారింది. అలాగే అటుగా వెళుతున్న వాహనదారులకు వర్షపు నీరు నిలిచి ఉన్న గుంతలు కనపడక ఇబ్బందికరంగా ఉందని పలువురు వాహనదారులు ఆవేదన చెందుతున్నారు.పాఠశాలకు వచ్చే విద్యార్థులు వర్షపు నీరు నిలిచి ఉన్న ఈ గుంతలో నుంచి నడిచి పాఠశాలకు రావటానికి కుంతల్లో నీరు నిలిచి ఆర్ అండ్ బి రహదారి నీటిమయంగా మారింది. విద్యార్థులు వర్షపు నీరు నిలిచి ఉన్న గుంతలలో జారీ పడి పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ బురదమయం అవుతున్నాయి, అంతేకాకుండా వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చే ప్రజలు వర్షం వచ్చిన ప్రతి సారి ఈ గుంతల నీటిలో నుంచి ప్రయాణించటం వలన ప్రమాదాలకు గురవుతున్నారు. అర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. సర్పంచ్ ఉమ్మినేని.బాబు, ఎస్ఎంసి చైర్మన్ కారంగుల లక్ష్మణ్ మాట్లాడుతూ రామాపురం గార్లపాడు, లక్ష్మీపురం, గోవిందపురం గ్రామాలకు కేంద్ర బిందువుగా ఉన్న జడ్పీఎస్ఎస్ గోవిందాపురం ప్రభుత్వ పాఠశాల ముందు మురుగునీరు నిలవడం చాలా బాధాకరంగా ఉందని, గతంలో తాత్కాలిక మరమతులు చేయించిన, వర్షాల వల్ల వాహనాల తాకిడి వల్ల కొట్టుకపోయి గుంతల మయంగా మారాయి. ఆర్ అండ్ బి అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసిన పట్టించుకోవట్లేదని గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు.పాఠశాల ముందు మురుగునీరు గుంటల వలన పాఠశాల విద్యార్థులు రోగాల బారిన పడతారేమో అని విద్యార్థిని తల్లిదండ్రులు భయాందోళనలో ఉన్నారు.ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి మరమ్మతులు చేయించాలని గ్రామ పెద్దలను విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నాను. ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి మరువతులు చేయాలని గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు ,ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## కేంద్ర ప్రభుత్వం క్రిమిలేయర్ ఎత్తివేయాలి: మాజీ రాజ్యసభ సభ్యుడు విహెచ్



సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి:బీసీలకు అవకాశాలు లేకుండా చేసేందుకు బీజేపీ ప్రభుత్వం క్రిమిలేయర్ తీసుకువచ్చిందని, దానిని ఎత్తివేయాలని రాష్ట్ర మాజీ రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో బీసీ ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ.. గతంలో మహాత్మా జ్యోతిబాపూలే అందరూ చదువుకోవాలని, అందరూ చదువుకుంటేనే దేశం పురోగతి అవుతుందన్నారని, దానిని ఆచరించి అంబేద్కర్ చదువుకుని దేశానికి భారత రాజ్యాంగాన్ని రచించి అందించారని కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం జనాభా ప్రాతిపదికన అవకాశాలు రావాలని ఉంటే ప్రధాని నరేంద్రమోడీ దానిని ఆచరించడం లేదని విమర్శించారు. బీసీలకు జనాభా ప్రకారం అన్ని పార్టీలు పార్లమెంట్ స్థాయిలో మూడు సీట్లు కేటాయించాలని హనుమంతరావు అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. బీసీలను కులాల వారిగా విభజిస్తున్నారని, అలా కాకుండా బీసీలుగా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారం కోసం బీసీలందరూ కలిసిరావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కులగణన చేయాలంటే చేయడం లేదని, వెంటనే కులగణన చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రభుత్వం ఇస్తామన్న రెండు కోట్ల ఉద్యోగాలు ఎమయ్యాయని ప్రశ్నించారు. అదే విధంగా నరేంద్రమోడీ ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్నాడని, తన దోస్తులైన అదానీ, అంబానీలకు లాభం చేకూర్చేందుకే పనిచేస్తున్నాడని ఆరోపించారు. ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని కూల్చివేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వకుంటే కేసీఆర్ నాంపల్లి దర్గా వద్ద బిచ్చమెత్తుకునేవాడని అన్నారు. ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. యువకుల త్యాగాలకు చలించి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలో నిర్వహించే బీసీ గర్జనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, మెదక్ పార్లమెంటు ఇంచార్జి గాలి అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు జగదీష్, లక్ష్మయ్య యాదవ్, తోపాజీ అనంతకిషన్, చెర్యాల ఆంజనేయులు, కండెం నర్సింలు, జార్జ్, కూన సంతోష్ కుమార్ ఉమ్మడి జిల్లాలోని బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యానవన పంటల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, జూలై 19, ప్రజాపాలన :జిల్లాలో ఉద్యానవన పంటల అభివృద్ధికి ఉద్యానవన, వ్యవసాయ శాఖలు, ఉపాధిహామీ పథకం అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయ భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి కల్పనతో కలిసి ఉద్యానవన, వ్యవసాయ శాఖల అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సాంకేతిక సహాయకులు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద ఉద్యానవన పంటల అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో సాగునీటి వసతి గల 5 ఎకరాల విస్తీర్ణం లోపు గల చిన్న, సన్నకారు రైతులను ఉద్యాన పంటలు సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని, ఎస్.సి., ఎస్.టి. రైతులకు 100 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందని, మిగిలిన వారికి 90 శాతం రాయితీతో మొక్కలు అందించడం జరుగుతుందని తెలిపారు. పథకంపై గ్రామాలలో టాం-టాం చేయించడం, రైతు వేదికలలో సదస్సులు నిర్వహించడం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వివిధ రకాల పండ్ల మొక్కలు మామిడి, సీతాఫలం, స్వీట్ ఆరెంజ్, జామ, సపోట, జీడితో పాటు డ్రాగన్ ఫ్రూట్స్ను కూడా అందించడం జరుగుతుందని, వీటిని ఉద్యానవన శాఖ పరిధిలో నిర్ణయించిన నర్సరీల ద్వారా పంపిణీ చేస్తామని తెలిపారు. అర్హత గల లబ్దిదారుల ఎంపిక అనంతరం శాఖ పరమైన అనుమతులు పొందిన తరువాత మొక్కలు పిట్టింగ్, ప్లాంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సూక్ష్మ నీటిపారుదల ప్రాజెక్టు క్రింద డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అర్హత గల రైతులను గుర్తించి ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాకు కేటాయించిన 1 వేయి 467 ఎకరాల లక్ష్యాన్ని సాధించే విధంగా వ్యవసాయ, ఉద్యానవన, ఉపాధిహామీ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, ఆగస్టు మాసాంతం వరకు పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో 5 ఎకరాల విస్తీర్ణం కన్నా అధికంగా భూమి గల రైతులను ఆయిల్పామ్ పంట సాగు చేసేలా ప్రోత్సహించాలని, ఆయిల్పామ్ పంట సాగుతో కలిగే లాభాలను రైతులకు వివరించి పంట సాగు విస్తీర్ణం పెరిగేలా చూడాలని తెలిపారు. జిల్లాలో 2023-24 సంవత్సరానికి గాను ఆయిల్పామ్ పంట సాగుపై నిర్ణయించిన 3 వేల 400 ఎకరాల లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సాంకేతిక సహాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## కృష్ణయ్య ని మర్యాదగాపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రేగాడి చిల్కమర్రి గ్రామస్తులు

ప్రజాపాలన ప్రతినిధి కొందుర్గు :కొందుర్గు మండల పోలీస్ స్టేషన్ కు నుతన ఎస్సైగా విచ్చేసినటువంటి కృష్ణయ్య ని మర్యాదగాపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రేగాడి చిల్కమర్రి గ్రామస్తులు.హరీశ్వర్ రెడ్డి( బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యూత్ వింగ్) బంధులాల్ ఎక్స్ ఎంపీటీసీ ఎక్స్ సర్పంచ్, సర్పంచ్ బుచ్చయ్య డిప్యూటీ సర్పంచ్ కుమార్, జాగృతి మండల కన్వీనర్ ఎడ్ల రవి.కిరణ్ కుమార్ రెడ్డి బి.మల్లారెడ్డి ఎన్ బాలయ్య , గిరి.వెంకటేష్ .యాదగిరి గ్రామ పెద్దలు.


## 14వరోజు పంచాయతీ కార్మికుల ధర్నా, పట్టించుకోని ప్రభుత్వం



ఆసిఫాబాద్ జిల్లా జూలై 19 (ప్రజాపాలన,ప్రతినిధి) : గ్రామపంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట చేస్తున్న సమ్మె14వ రోజుకు చేరుకుంది. బుధవారం వివిధ రాజకీయ పార్టీ, ప్రజా సంఘ నాయకులు, కార్మికులకు మద్దతు తెలిపి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేని యెడల కార్మికులతో పాటు మేము కూడా పోరాటంలో పాల్గొంటామని అన్నారు. కార్మికులు అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని, వారికి పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, 11వ పిఆర్సి, జీవో 60ని వెంటనే అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోకపోతే కార్మికులతో కలిసి పోరాటాలు కొనసాగిస్తామని రౌండ్ టేబుల్ సమావేశంలో అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు, మర్సకోల సరస్వతి, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు కేశవ్ రావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, బీఎస్పీ పార్టీ నాయకులు బుక్యా రాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్, సిపిఐ ఎంఎల్ పార్టీ తిరుపతి, రైతు అధ్యక్షులు వైరగాడే మారుతి పటేల్, మాలాశ్రీ, కార్మికులు రాజేందర్,శ్రీకాంత్,సమ్మయ్య, మహేష్, రాజు, పాల్గొన్నారు.


## విద్యార్థుల ఎదుగుదలకు సమగ్ర చర్యలు తీసుకోవాలి: ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్

ఆసిఫాబాద్ జిల్లా జులై19 (ప్రజాపాలన,ప్రతినిధి) : విద్యార్థుల



ఎదుగుదలకు సమగ్ర చర్యలు తీసుకోవాలని ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్ తెలిపారు. బుధవారం మండలంలోని మోవాడ్ ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి, విద్యార్థులతో మాట్లాడి, పలు విషయాలు తెలుసుకొని, పాఠశాలలో భోజన వసతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు నూతన విధానాలు అమలు చేయాలన్నారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.అనంతరం హరితహార కార్యక్రమం మండలంలోని మోవాడ్, అడ దస్నాపూర్, వావుదం,తదితర ప్రాంతాలలో ఏర్పాటుచేసిన హరితహారం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని మొక్కలు పెంచాలని, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు లింగు, సత్యవేణి, సావిత్రి,ఎంపీడీవో శశికళ, చంద్రశేఖర్, సర్పంచులు కీర్తన రావు, లింగు, ఫారెస్ట్ సిబ్బంది, పంచాయితీ సెక్రటరీలు, పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న విద్యార్థి నాయకుడు షేక్ సల్మాన్ పాషా



మంచిర్యాల టౌన్, జూలై 19, ప్రజాపాలన : మానవత్వం చాటుకున్న విద్యార్థి నాయకుడు షేక్ సల్మాన్ పాష వారి అన్నయ్య కొడుకు అబిద్ జన్మదిన సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీ కి ఎ పాజిటివ్ రక్తం అత్యవసరమని తెలుసుకున్న వెంటనే స్పందించి మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీకి చేరుకొని రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నాడు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీ బంధువులు షేక్ సల్మాన్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేరల వంశీ బచ్చలి ప్రవీణ్ కుమార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సమ్మెను మరింత ఉధృతం చేస్తాం



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 19 ప్రజాపాలన ప్రతినిధి :14 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడం ప్రభుత్వం యొక్క మొండి వైఖరికి నిదర్శమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి యాదయ్య అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతుగా యాచారం మండల కేంద్రంలోఆయన మాట్లాడారు. ఎన్నో ఏండ్లుగా వెట్టి చాకిరి చేస్తున్న.... గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయమని సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21న కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన అన్నారు. కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొనాలని. యాచారం మండలం కార్యదర్శి మస్కు సంజీవ విజ్ఞప్తి చేశారు.

### బడి వేళకు బస్సు రాక విద్యార్థులకు తప్పని తిప్పలు

### ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు ఏర్పుల తరంగ్



ఇబ్రహీంపట్నం జూలై తేదీ19 ప్రజాపాలన ప్రతినిధి :మండల కేంద్రంలో బొంగులూరు మోడల్ స్కూల్ విద్యార్థులకు పాఠశాల సమయానికి బస్సు లేక ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులకు సపరేట్ బస్సు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షాన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తరోకాలు విద్యార్థులతో కలిసి నిర్ణయిస్తాం పాఠశాలలు, కళాశాలలు సమయానికి విద్యార్థులకు అనుకూలంగా బస్సు నడిపించాలి.

### బోడుప్పల్ కార్పొరేషన్లో రూ 73.50 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి మల్లారెడ్డి మేయర్





వేడిపల్లి, జూలై19 (ప్రజాపాలన ప్రతినిధి):బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో రూ 73.50 లక్షలతో పలు అభివృద్ధి పనులను మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, స్థానిక కార్పొరేటర్లు లతో కలిసి కార్మికశాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు కార్పొరేషన్లోని 3వ డివిజన్ కృష్ణనగర్లో స్థానిక కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ తో కలిసి మంత్రి మల్లారెడ్డి రూ 33.50 లక్షల వ్యయంతో డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 24వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ గుర్రాల రమ వెంకటేష్ యాదవ్ లతో కలిసి మంత్రి మల్లారెడ్డి రూ 40 లక్షలతో సీసీ రోడ్డు వీరారెడ్డి నగర్ చౌరస్తా నుండి అంబేద్కర్ నగర్ వరకు గల పనులకు శకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, కార్పొరేటర్లు,కో అప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, యువజన విభాగం మరియు మున్సిపల్ కమీషనర్ వేణుగోపాల్ రెడ్డి, సిబ్బంది, కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.



**చేవెళ్ల నూతన ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టిన సాయిరాం గారిని మర్యాదపూర్వకంగా కలిసిన శుభాకాంక్షలు తెలియజేసిన భాజపా చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి.**

## గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ




ఇబ్రహింపట్నం జూలై తేది 19 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం తమ సమస్యల పరిష్కారం కోసం గత14రోజులుగా యంపీ డివో కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు నేనవత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులసమ్మెకు మద్దతు తెలిపారు ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా హాజరు అయిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు గ్రామాల్లో ఉదయమే గ్రామాల్లో ని విధులు అన్ని తిరుగుతూ ఎక్కడ చెత్త చెదారం ఉన్న మురికి ఉన్న విధులు ఊడ్చి మురికి ఎక్కడ ఉన్నా తొలగించి శుభ్రం చేసి గొప్ప కార్మికులు గ్రామ పంచాయతీ కార్మికులు అన్నారు కరోన లాక్ డౌన్ లో సైతం ప్రాణాలకు తెగించి మరి ప్రజలకు దగ్గర ఉండి ప్రజలకు సేవ చేసిన కార్మికులు ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వనికి కనిపించటం లేద గ్రామానికి ఎవ్వరైనా ప్రజా ప్రతినిధులు వస్తే ముందు ఉంది అన్ని పనులు చేయటానికి కార్మికులు కావాలి ఇప్పుడు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తే ప్రభుత్వం పట్టించు కోదా ఇదేనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీరు గ్రామ పంచాయతీ కార్మికులు అంటే అంత చులకన చాలి చాలని వేతనతో తాత ముత్తత ల నుండి గ్రామ పంచాయతీ కార్మికులుగా ఎట్టి చాకిరి చేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలి ఫర్మేట్ చేయాలి ప్రభుత్వమే వేతనాలు ఇవ్వాలి అన్ని రకాల బెన్ ఫిట్స్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో కార్మికుల తో కలసి ఉద్యమం వేగవంతం చేస్తాం అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వని హెచ్చరిస్తున్నాంఈ కార్యక్రమంలోమంచాల మండలం ఎస్టీ సెల్మండలం అధ్యక్షుడుసపవట్ రామారావు నాయక్ఇబ్రహీంపట్నం మండలం యువజన విభాగం అధ్యక్షుడుగోరెంకాల నందకుమార్ ముదిరాజ్గ్రామ పంచాయతీ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటులో బీసీ బిల్లును పెట్టాలి

**75శాతం ఉన్న బిసీలను 10శాతం కూడా లేని అగ్రవర్గాలు పాలిస్తున్నారు**
**బీసీ బిల్లుకు అనుకూలంగా పార్లమెంటు లో ని 32 పార్టీలు లేఖలు ఇచ్చాయి**
**చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి**
**బీసీ సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్**



మంచిర్యాల బ్యూరో, జూలై 19, ప్రజాపాలన: పార్లమెంటులో బీసీ బిల్లును ప్రవేశపెట్టాలని బీసీ సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ అన్నారు. మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్ లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. గురువారం నుండి ప్రారంభం కాబోయే పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి, చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. దేశంలో రాష్ట్రంలో గత 40 సంవత్సరాలుగా బీసీ జనాభా ఎంతో, వాటా కూడా అంతే కావాలని ఉద్యమాలు నడుస్తున్న గతంలో దేశాన్ని అత్యధిక సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ ఇప్పుడు అధికారంలో ఉన్న బిజెపి అయినా బీసీలకు చట్ట సభలలో తగిన ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. బీసీలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే వివిధ పార్టీలు భావిస్తున్నాయన్నారు. పార్లమెంటులో ప్రాతినిధ్యం వహిస్తున్న 36 రాజకీయ పార్టీల నుండి 32 పార్టీలు బీసీ బిల్లుకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వానికి లేఖలు ఇవ్వడం జరిగిందన్నారు. దేశ జనాభాలో 10% కూడా లేని అగ్రకులాలు, రాష్ట్ర జనాభాలో ఏడు శాతం ఉన్న అగ్రవర్ణాలు దేశాన్ని రాష్ట్రాన్ని గత 75 సంవత్సరాలుగా పాలిస్తున్నారన్నారు. దేశ జనాభాలో 60 శాతం, రాష్ట్ర జనాభాలో 56% ఉన్న బీసీలు పాలించ పడుతున్నారని ఆయన అన్నారు. ఇదేనా ప్రజాస్వామ్యం..? ఇదే నా సామాజిక న్యాయమని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్య వాటా ఇవ్వాలని, లేనిపక్షంలో ఇతర అగ్రవర్ణ పార్టీలకు బీసీల సత్తా రుచిచూపించాల్సి ఉ ంటుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ సీనియర్ నాయకులు గజ్జెల్లి వెంకన్న, రాజేశం గౌడ్, బోడంకి మహేష్, కొత్తకొండ రమేష్, గగ్గూరి రాజన్న, జంబోజి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపాలిటీలో కందాడ గ్రామ పంచాయతీని కలపొద్దు: కందాడ ఉపసర్పంచ్ గౌండ్లకావ్య కృష్ణ గౌడ్



చేవెళ్ల జూలై 19(ప్రజాపాలన): చేవెళ్ల మండలాన్ని నూతన మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తున్న క్రమంలో కందాడ గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేస్తున్నారన నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఉపసర్పంచ్ గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్ తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఉప సర్పంచ్ మాట్లాడుతూ... చేవెళ్ల మండలాన్ని మున్సిపాలిటీగా చేయడాని స్వాగతిస్తామని తెలిపారు. తమ గ్రామాన్ని మాత్రం మున్సిపాలిటీలో కల్పొద్దని ప్రభుత్వాని కోరారు. గ్రామంలో ప్రజలంతా మున్సిపాలిటీ వద్దు గ్రామపంచాయతీ కావాలంటున్నారని తెలిపారు. గ్రామ ప్రజల అభిప్రాయ సేకరణ లేకుండా సర్పంచ్ ఎంపీటీసీ ప్రజాప్రతినిధులు గ్రామాన్ని మున్సిపాలిటీలో ఎలా కలుపుతారని ప్రశ్నించారు. మున్సిపాలిటీ వలన గ్రామంలో ప్రజలు ఉపాధి హామీని కోల్పోతరని ఇంటి పన్నుల రూపంలో వేసే అధిక పనుల భారం మోయలేరంటు తెలిపారు. వెంటనే గ్రామాన్ని మున్సిపాలిటీలో కలిపే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. లేకపోతే గ్రామ ప్రజల నుంచి తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

### నేషనల్ డి వార్మింగ్ డే సందర్భంగా మండల టాస్కోర్స్ కమిటీ సమావేశం



మధిర జులై 19 ప్రజాపాలన ప్రతినిధి దానికి ఎంపీడీవో కార్యాలయంలో మండల టాస్క్ ఫోర్స్ కమిటీ ఎంపీడీవో ఎస్ కే. సిలార్ సాహెబ్ అధ్యక్షతన జరిగినది నేడు జరగబోయే నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మధిర మండలంలో ఉన్న మొదటి. వయస్సు19 ఉన్న మొత్తం 14,560 మంది పిల్లలకు గ్రామంలో, అంగన్వాడి సెంటర్స్, ప్రభుత్వ, ప్రైవేటుపాఠశాలల యందు, రెసిడెన్షియల్ స్కూల్స్ నందు, ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలల యందు,ప్రభుత్వ పాలిటెక్నిక్ నందు అలానే డిగ్రీ కళాశాలలో 19 సంవత్సరాల్లో పిల్లలందరికీ ఈ మాత్రలను భోజనము తర్వాత చప్పరించటం కానీ నమిలి మింగటం కానీ చేయవలెనని, ఫిట్స్ ఇతర పెద్ద అనారోగ్యములు ఉన్న పిల్లలు తప్ప మిగిలిన అందరూ వేసుకోవచ్చు అని, మాటూరు పేట, దెందుకూరు వైద్యాధికారులుడాక్టర్ వెంకటేష్, డాక్టర్ పృధ్వి తెలియపరిచారుఈ సమావేశంలో ఎంపీడీవో ఎస్ కే. సిలార్ సాహెబ్,శాస్త్రి, ఐసిడిఎస్ సూపర్వైజర్స్, మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రావు, ఐకెపిరెడ్డి, ఆరోగ్య పర్యవేక్షణ అధికారులు గోవింద్, శరత్ బాబు, భాస్కర రావు, మోక్షరాణి పాల్గొన్నారు

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనం, బ్యాంకు, ఆఫీస్, గోదాం, రైతు వేదిక ప్రారంభోత్సవం



ప్రజా పాలన ప్రతినిధి కొందుర్గులి కొందుర్గు మండల కేంద్రంలో పల్లె బాట కార్యక్రమం ద్వారా వాడ వాడ తిరుగుతూ వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి కష్టం రాకుండా రైతును రాజు చేయాలనే ముఖ్య దైవంతో సీఎం కేసీఆర్ వ్యవసాయానికి పెద్దపీట వేసి ఇంకా రానున్న రోజుల్లో తప్పకుండా రైతులకు మరింత మేలు చేసే విధంగా ముఖ్యమంత్రి ముందంజలో ఉంటారని ప్రజలందరూ ఆదరించే ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు ఉమ్మడి పిఎసిఎస్ సంబంధించి నూతన భవన సముదాయాలు బ్యాంకు,ఆఫీసు, గోదాము నిర్మించడం చాలా గొప్ప విషయం దీనికి సహకరించిన చైర్మన్ల, డైరెక్టర్లను అభినందించారు దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ ఈటె గణేష్, ఛైర్మెన్ దామోదర్ రెడ్డి వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎలిగంటి శ్రీధర్ రెడ్డి, ఎంపీపీ పోతురాజు జ్యంగయ్య సయ్యద్ ఆఫీస్, షాద్నగర్ నియోజకవర్గం లారీ ఓనర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సయ్యద్ సాదిక్ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ స్థానిక సర్పంచ్ ఆదిలక్ష్మి , ఎంపీడీవో ఆంజనేయులు, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ, మేనేజర్ దయాకర్ రెడ్డి, సహకార సంఘం జిల్లా డైరెక్టర్ మంజుల రెడ్డి, ఉ మ్మడి మండలాల ఎంపిటిసి సభ్యులు వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

### షాబాద్ మండల బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం

ప్రజాపాలన ప్రతినిధి షాబాద్ బహుజన్ సమాజ్ పార్టీ షాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాబోయే ముఖ్యమంత్రి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు కార్మిక విభాగం రంగారెడ్డి జిల్లా కన్వీనర్ మాలగళ్ళ యాదగిరి రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా నియమితులైనటువంటి యాప చెట్టు యాదగిరి శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు చిన్నగండు భాస్కర్ షాబాద్ మండలంలోని బహుజన్ సమాజ్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఉపాధ్యక్షులు కర్రె శ్రీశైలం షాబాద్ మండల్ ఇన్చార్జ్ నూతనంగా నియమకం అయిన సందర్భంగా పూలమాలలు శాలువాలతో



సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఎస్పి షాబాద్ మండల అధ్యక్షులు మల్లీ వెంకటేష్, మున్నూరుకాపు శ్రీనివాస్ మండల కోశాధికారి టేకులపల్లి రఘు ఎం కుమార్ జే రాములు ఏం చింటూ టి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

### బోనాలతో వచ్చిన దళితులను అడ్డుకున్న అగ్రకులాలు



మేడ్చల్ జిల్లా (ప్రజాపాలన ప్రతినిధి) :మేడ్చల్ జిల్లా రావల్కోల్ గ్రామంలో బోనాలు సమర్పించుకోవడానికి అమ్మవారి ఆలయానికి వచ్చిన దళిత మహిళలను కొందరు అగ్రకులస్థులు అడ్డుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుల వివరాల ప్రకారం, రావల్కోల్ గ్రామంలో సోమవారం సాయంత్రం మర్రిమైసమ్మ బోనాల ఉత్సవాలు నిర్వహించారు. గ్రామంలోని అందరు కలసి బోనాలతో అమ్మ వారిని దర్శించుకోవటానికి ఆలయం వద్దకు చేరుకున్నారు. అగ్రకులస్తులతో పాటుగా గ్రామంలోని దళిత మహిళలు కూడా అమ్మవారికి బోనాలు సమర్పించడానికి వచ్చారు. దళిత మహిళలను గమనించిన కొందరు అగ్రకులస్థులు దళితులు అమ్మవారికి బోనాలు సమర్పించడానికి వీల్లేదంటూ వారిని అడ్డుకున్నారు. దళిత మహిళలు మమ్మల్ని ఎలా అడ్డుకుంటారు అని వారిని ప్రతిఘటించగా వాగ్వాదం దారి తీసింది. వాగ్వాదం మధ్యలో పెద్దలు జోక్యం చేసుకుని ఇతర కులాల వారు అమ్మవారికి బోనాలు సమర్పించిన తర్వాతే దళితులు సమర్పించుకోవాలని హుకుం జారీ చేశారు. దాంతో గ్రామ పెద్దల మాట దాటి చేసేదేమీ లేక వారు అక్కడే రెండు గంటల పాటు తలపై బోనాలతో వేచి ఉండి మొక్కు తీర్చుకున్నారు. ఈ ఘటన బయటికి పొక్కకుండా గ్రామ పెద్దలు పలు ప్రయత్నాలు చేసినప్పటికీ మంగళవారం కొందరు యువకులు పోలీసుస్టేషన్కు చేరుకుని ఫిర్యాదు చేశారు. విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు వారికి హామీ ఇచ్చారు. సమాజం అభివృద్ధి చెందుతున్నప్పటికీ తాము మాత్రం ఇంకా వివక్షకు గురవుతున్నామని దళిత యువకులు ఆవేదన వ్యక్తం చేశారు.

## కల్వకోల్ లక్ష్మీదేవమ్మ గార్డెన్ లో ఘనంగా శిగ ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం జూలై తేది 19 ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీలోని కల్వకోల్ లక్ష్మీదేవమ్మ గార్డెన్ లో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు అయోధ్య కరసేవకులు శిగ ప్రభాకర్ గౌడ్ 50వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన శిగ ప్రభాకర్ గౌడ్ చిన్ననాటి నుంచి ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా, అయోధ్య కర సేవకునిగా పనిచేసి బిజెపి పార్టీలో వివిధ స్థాయి పదవులు చేపట్టి, బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది అని ఆయన వ్యాఖ్యానించారు. శిగ ప్రభాకర్ గౌడ్ ను యువత ఆదర్శంగా తీసుకొని బి జె పి పార్టీలో చేరి , హిందువులు ఏకతాటిగా ఐక్యంగా ఉంటూ బిజెపి పార్టీ కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్త అశోక్ గౌడ్, ఆదిభట్ల మున్సిపాలిటీ కౌన్సిలర్ పొట్టి రాములు, భువనగిరి పార్లమెంటు కో కన్వీనర్ నారాయణ యాదవ్, ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు శిగ వీరస్వామి గౌడ్, డొంకని ఈశ్వర్ గౌడ్, కాకి పరమేష్ ముదిరాజ్, హరిదాస్ గౌడ్, కార్తీక్ గౌడ్, నారాయణ ముదిరాజ్, అశోక్ గౌడ్, లక్ష్మీపతి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, పాపయ్య గౌడ్, నరసింహ గౌడ్, విష్ణు గౌడ్, సతీష్ గౌడ్, మనోహర్ లాల్, రమాదేవి, శ్రీదేవి, జయశ్రీ, గణేష్ గౌడ్, నరసింహారెడ్డి, శివకుమార్, వినయ్, రాఘవేందర్, సంతోష్, శ్రీకాంత్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## మంచిరెడ్డి కిషన్ రెడ్డి అభివృద్ధి చూసి 600మంది కాంగ్రెస్ లో నుండి బీఆర్ఎస్ లో భారీ చేరికలు



ఇబ్రహింపట్నం జూలై తేది 19 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ-హయత్ నగర్ మండలం రొక్కం భీం రెడ్డి, సీనియర్ నాయకులు జక్కా రామ్ రెడ్డి , సీనియర్ నాయకులు బొక్క మన్మోహన్ రెడ్డి , సీనియర్ నాయకులు గుర్రం చంద్ర శేఖర్ రెడ్డి , తుర్కయంజాల్ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు పోరెడ్డి నర్సింహ రెడ్డి , తుర్కయంజాల్ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు మరియమ్మ చెన్నయ్య, 6మంది తుర్కయంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లులి రొక్కం అనిత చంద్ర శేఖర్ రెడ్డి గారు, మర్రి మాధవి మహేందర్ రెడ్డి , నారని కవిత శేఖర్ గౌడ్ , బొక్క శ్రీలత గౌతమ్ , బొక్క రవీందర్ రెడ్డి , కొంద్రు మల్లేష్ గారు సుమారు 600 మంది కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీని వీడి భారత రాష్ట్ర సమితి పార్టీలో రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరుతున్నారనన్నారు.

## కేశపట్నంలో వానరసైన్యంతో ప్రజలకు ఇబ్బందులు



శంకరపట్నం జూలై 19 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేశవపట్నంలో రోజురోజుకు కోతులు బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి. బుధవారం గ్రామంలోని ఎస్సీబీసీ కాలనీలో వందలాది కోతులు ఇండ్లపై చేరి ఇంటి పైకప్పులను పీకేస్తూ ప్రజలను ఇబ్బందుల గురి చేస్తున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం ఈ కోతుల సమస్యపై దృష్టి సారించకపోతే రానున్న రోజుల్లో వీటి సంఖ్య అంతకంతకు పెరుగుతూ పోయి ప్రజలపై దాడులు చేసే పరిస్థితులు తలెత్తనున్నాయని ప్రజలు వాపోతున్నారు.

## కూలి రేట్ల పోరాటాలు ఉద్ధృతం చేస్తాం: వడ్ల రాజు



శంకరపట్నం జూలై 19 ప్రజాపాలన రిపోర్టర్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ కార్మికుల కూలి రేట్లు పెంచాలని కోరుతూ ఆందోళనలు ఉధృతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు పిలుపునిచ్చారు. బుధవారం శంకరపట్నం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ కార్మికుల వేతనాలు పెరగకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన జీవోను సమీక్షించకపోవడం విచారకరమని అన్నారు.

# ప్రతి ఒక్క నులి పురుగును నలిపేద్దాం



మధిర రూరల్ జూలై 19 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో ప్రతి ఒక్కరు నులి పురుగులను అరికడదాంమాటూరుపేట వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ ఆదేశం మేరకు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కళాశాల విద్యార్థులకు రేపు జరగబోయే ఎన్ డి డి ప్రోగ్రాం పై విద్యార్థులకు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించిన హెల్త్ సూపర్వైజర్, భాస్కరరావు టి ఎం ఆర్ ఎస్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఎస్.కె షమీం అధ్యక్షతన విద్యార్థుల సమావేశం నిర్వహించి నులిపురుగుల వలన పిల్లలలో వచ్చే అనారోగ్యాలు, ఆల్బెండజోల్400 గ్రాములు. టాబ్లెట్ వేసుకునే విధానంపై డిజిటల్ క్లాస్ ద్వారా పిల్లలకు వివరించడం జరిగిందివిద్యార్థులుపరిశుభ్రత పాటించాలని, చేతి గోళ్లు పెరగకుండా ఎప్పటికప్పుడు ప్రతివారం కట్ చేసుకోవాలని, బాత్రూమ్స్ ఉపయోగించిన తరువాత, భోజనం చేసేముందు హ్యాండ్ వాష్ కచ్చితంగా చేసుకోవాలని, అపరిశుభ్ర పండ్లు, శుభ్రత లేని ఆహార పదార్థాలను భుజించకూడదని, సరిగ్గా ఉడకని మాంసాహారంతినడం వల్ల, అపరిశుభ్రమైన మంచినీరు తాగడం వల్ల, స్వీట్స్ అధికంగా తినడం వల్ల శరీరంలో నులిపురుగులు చేరి పిల్లల్లో కడుపునొప్పి తో ప్రారంభమై, ఒళ్లంతా దురదలు, బలహీనంగా అయిపోవటం, చదువుల వెనుకబడిపోవడం, నీరసం, ఎక్కువసార్లు మరుగుదొడ్డికి వెళ్లడం లక్షణాలు రావచ్చునువర్షాకాలంలో దోమలు కుట్టకుండా దుస్తులను నిండుగా ఉండేటట్టు చూసుకోవాలని,దోమలు కుట్టకుండా చూసుకోవాలని, డ్రై డే పాటించాలని, పరిసరాలు పరిశుభ్రతగా ఉంచుకోవాలని, జ్వరాలు,జలుబు,దగ్గు,చర్మ రోగాలు ఉంటే స్టాఫ్ నర్స్ గారికి తెలియపరచాలని విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కల్పించారుఈ ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్కే షమీం, క్రాంతి కుమార్, స్టాఫ్ నర్స్ శ్రీలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ




ఇబ్రహింపట్నం జూలై తేది 19 ప్రజాపాలన ప్రతినిధి మంచాల మండలం తమ సమస్యల పరిష్కారం కోసం గత14 రోజులుగా యంపీ డివో కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు నేనవత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా హాజరు అయిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు గ్రామాల్లో ఉదయమే గ్రామాల్లో ని విధులు అన్ని తిరుగుతూ ఎక్కడ చెత్త చెదారం ఉన్న మురికి ఉన్న విధులు ఊడ్చి మురికి ఎక్కడ ఉన్నా తొలగించి శుభ్రం చేసి గొప్ప కార్మికులు గ్రామ పంచాయతీ కార్మికులు అన్నారు కరోన లాక్ డౌన్ లో సైతం ప్రాణాలకు తెగించి మరి ప్రజలకు దగ్గర ఉండి ప్రజలకు సేవ చేసిన కార్మికులు ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వనికి కనిపించటం లేద గ్రామానికి ఎవ్వరైనా ప్రజా ప్రతినిధులు వస్తే ముందు ఉంది అన్ని పనులు చేయటానికి కార్మికులు కావాలి ఇప్పుడు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తే ప్రభుత్వం పట్టించు కోదా ఇదేనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీరు గ్రామ పంచాయతీ కార్మికులు అంటే అంత చులకన చాలి చాలని వేతనతో తాత ముత్తత ల నుండి గ్రామ పంచాయతీ కార్మికులుగా ఎట్టి చాకిరి చేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలి ఫర్మేట్ చేయాలి ప్రభుత్వమే వేతనాలు ఇవ్వాలి అన్ని రకాల బెన్ ఫిట్స్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో కార్మికుల తో కలసి ఉద్యమం వేగవంతం చేస్తాం అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వని హెచ్చరిస్తున్నాంఈ కార్యక్రమంలో మంచాల మండలం ఎస్టీ సెల్మండలం అధ్యక్షుడు సపవట్ రామారావు నాయక్ఇబ్రహీంపట్నం మండలం యువజన విభాగం అధ్యక్షుడు గోరెంకాల నందకుమార్ ముదిరాజ్ గ్రామ పంచాయతీ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నాయకులకు పంచాయతీ కార్మికుల పోరాటం కనిపించడం లేదా..?



బోనకల్, జూలై 19 ప్రజా పాలన ప్రతినిధి:తమ సమస్యల సాధన కొరకు పోరాటం చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పోరాటానికి మద్దతు ఉంటుందని సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ టిడిపి ఇతర ప్రజాసంఘాల నాయకులు వెల్లడించారు. స్థానిక ఎస్ఆర్ కళ్యాణ మండపంలో మరీదు పుల్లయ్య అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశం లో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, టీడీపీ మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొని మాట్లాడుతూ గత 14 రోజులుగా పంచాయతీ కార్మికులు తమ సమస్యల కోసం పోరాటం చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమైన విషయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశం కానీ దేశంలో ఎక్కడో మీడియాలో మాట్లాడితే స్పందించి ధర్నాలు రాస్తారోకాలు చేసిన అధికార పార్టీ నాయకులకు కళ్ళ ముందు పోరాటం చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పోరాటం కనిపించడం లేదా అని వారు ప్రశ్నించారు. ఈ రోజుల్లో బిల్డింగ్ వర్కర్స్ గా పని చేసే వారికి రోజుకి 600 నుండి 1000 రూపాయల వేతనం వస్తుండగా గ్రామపంచాయతీ సిబ్బందికి 300 ఇవ్వటమేందన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే విడుదల చేసిన జీవోలలో కనీస వేతనం 480 ఒక రోజుకు ఉండగా అదే రాష్ట్ర ప్రభుత్వం వారు విడుదల చేసిన జి వో లను ఉల్లంఘించడం దారుణమైన విషయం అన్నారు. కార్మికులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని అంచలంచలుగా పోరాటాలు చేస్తున్నారని, వీలైనంత త్వరగా జేఏసీ నాయకులను చర్చలకు పిలిపించి వారి సమస్యల పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం నరసింహారావు, తెలుగు రైతు ఖమ్మం జిల్లా అధ్యక్షులు నందమూరి సత్యనారాయణ, సిఐటియు మండల కన్వీనర్ వీరబాబు, కుక్కల కోటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ బంధం శ్రీనివాసరావు, గార్లపాడు,జానకిపురం సర్పంచులు దారెల్లి నరసమ్మ, చిలక వెంకటేశ్వర్లు రావినూతల ఎంపీటీసీ కందిమల్ల రాధా, మాజీ సర్పంచులు గుగులోతు పంతు, షేక్ వజీర్, తదితరులు పాల్గొని మద్దతు తెలియజేశారు.

## భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్ఈడి లైట్లు పంపిణీ




బోనకల్ ,జూలై 19 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన భాగం రాకేష్ (ఎన్నారై)భాగం సేవా ఫౌండేషన్ ద్వారా ఆళ్లపాడు గ్రామంలో ముస్లిం సోదరులకు పీరుల సావిడిలో,మసీదులో సుమారు 20,000రూపాయలు విలువ చేసే ఎల్ఈడీ లైట్లను బుధవారం అందజేశారు. అదేవిధంగా ఆళ్లపాడు ముత్యాలమ్మ తల్లి గుడి దగ్గరకు ఒక ఎల్ఈడి లైటును మరీదు బరకయ్య కి ఇవ్వటం జరిగినది. దీనికి ఆళ్లపాడు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఎల్ఇడి లైట్లను రాకేష్ తండ్రి భాగం రాధాకృష్ణమూర్తి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగం పాపారావు, భాగం నాగేశ్వరరావు, షేక్ పకీర్ సాహెబ్, అనబోతు శ్రీనివాసరావు, వడ్డెబోయిన ఉపేంద్ర, పొట్ట పెంజర గోపి పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ మధిర గోల్డ్ కు అవార్డుల పంట



మధిర రూరల్ జూలై 19 ప్రజా పలన ప్రతినిధి నల్గొండ జిల్లాపరిధిలో మంగళవారం రాత్రి నల్గొండలో జరిగిన లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 ఈ 22 సంవత్సరం 23 సంవత్సరంలో చేసిన సేవా కార్యక్రమాలకు గాను లయన్స్ క్లబ్ ఆఫ్ మధిర గోల్డ్ కు డిస్ట్రిక్ట్ గవర్నర్ పీఎంజేఎఫ్ లయన్ తీగల మోహన్రావు చేతుల మీదుగా అవార్డులు అందుకోవటం జరిగిందిఈ కార్యక్రమంలో మధిర గోల్డ్ అధ్యక్షులు లయన్ చారుగుండ్ల వెంకట లక్ష్మీ నరసింహారావు, కార్యదర్శి లయన్ కుంచం కృష్ణారావు, కోశాధికారి లయన్ కాజా కిరణ్ కుమార్, కాజా చక్రధర్ రావు పాల్గొనడం జరిగింది క్లబ్ ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే పలు సేవా కార్యక్రమాలు చేసి జిల్లాలో మంచి గుర్తింపు పొందినందులకు వి డి జి 2 ఎం జె ఎఫ్ లయన్ నంబూరు మధుసూదన్ రావు, రీజన్ చైర్మన్ లయన్ దారా శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ లయన్ లగడపాటి ప్రభాకర్ రావు, రీజన్ సెక్రటరీ లయన్ పెనుగొండ ఉపేందర్ రావు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు

## మున్సిపాలిటీలోఅంబేద్కర్ ఆడిటోరియం నిర్మాణానికి శంకుస్థాపన



మధిర జూలై 19 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు. నాలుగో వార్డ్ లో గలరూ 2.60 కోట్లతో ఇల్లందులపాడు వద్ద శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్పర్సన్ మొండితో కలత మరియు పాలకమండలి.మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లందులపాడు వద్ద ప్రభుత్వ స్థలంలో సుమారు 2.60 కోట్లతో నిర్మించనున్న అంబేద్కర్ ఆడిటోరియ భవనానికి ఈరోజు చైర్మన్ లింగాల కమల్ రాజు సూచనల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత ఆధ్వర్యంలో పాలకమండలి సమక్షంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మంత్రి పువ్వాడ, ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు సహాయ సహకారాలతో మున్సిపాలిటీ ని అభివృద్ధి చేయడం జరుగుతుందని దానిలో భాగంగానే ఇప్పటికే సుమారు 100 కోట్ల పైగా నిధులతో మధిర మున్సిపాలిటీ లో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు మున్సిపాలిటీ శ్రీకారం చుట్టిందని వారు తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం తోనే మధిర మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమని వారు గుర్తు చేశారు.ఈ.కార్యక్రమంలో కమిషనర్ రమాదేవి, ఏ ఈ నరేష్ రెడ్డి, వైస్ చైర్మన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, మధిర సొసైటీ చైర్మన్ బిక్కి ప్రసాద్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పట్టణ కమిటీ కార్యదర్శిఅరిగ శ్రీనివాసరావు, మున్సిపాలిటీ పాలక మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న వినాయకుడి గుడి చైర్మన్



మధిర జూలై 19 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు మెయిన్ రోడ్ లోని వినాయక గుడి వద్ద మోటమర్రి గ్రామ వాస్తవ్యులు తాళ్లూరి కృష్ణయ్య కుమారులు సునీల్, దుర్గాప్రసాద్ మరియు వారి స్నేహితులు రవి ,గోపి, ప్రశాంత్, రాకేష్, వెంకటేష్ వారి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారం భించిన వినాయక ఆలయ కమిటీ చైర్మన్ బాణాల శంకరాచారి. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాలలో కల్లా అన్నదానం మిన్న అని అన్నదాతలను అభినందించారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు పెళ్లిరోజు సందర్భంగా వినాయకుని గుడి వద్ద అన్నదాన కార్యక్రమంనకు ఆర్థిక సహకారం అందించవలసినది గా కోరారు. ఈకార్యక్రమంలో పూజారి రవి శాస్త్రి, వలిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నేడు బషీరాబాద్ మండల సర్వసభ్య సమావేశం

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి బషీరాబాద్ మండల సర్వసభ్య సమావేశం20వ తేదీ గురువారం రోజు జరుగుతుందని ఎంపీడీవో రమేష్ తెలిపారు. షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవానికి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి సర్పంచులు ఎంపిటిసిలు ప్రజాప్రతినిధులు అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి నిధుల సమీక్ష ,సమస్యల సమీక్ష, %న%వివిధ శాఖల పనుల మంచి సమీక్ష ప్రజా సమస్యల నిర్లక్ష్యం చేస్తూ ప్రజాప్రతి నిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లవచ్చు.సమస్యలను విషయంలో చర్చించి అభివృద్ధికి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తారు. సమావేశంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# "విరూపాక్ష" నచ్చితే "హిడింబ" కూడా నచ్చుతుంది.!



ఈ వారం థియేటర్స్ లో రిలీజ్ కి రావడానికి సిద్ధం అవుతున్న లేటెస్ట్ చిత్రాల్లో థ్రిల్లర్ అండ్ యాక్షన్ మూవీ లవర్స్ ని టార్గెట్ గా పెట్టుకొని రిలీజ్ కి రాబోతున్న చిత్రం "హిడింబ" కూడా ఒకటి. మరి దర్శకుడు అనీల్ కన్నెగంటి తెరకెక్కించిన ఈ చిత్రంలో యంగ్ హీరో అశ్విన్ బాబు నటించగా నందిత శ్వేతా హీరోయిన్ గా నటించింది. అయితే ఈ చిత్రాన్ని కూడా నిన్న తెలుగు స్టేట్స్ లో పలు చోట్ల ప్రీమియర్స్ గా వేయగా వాటికి మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ చిత్రంపై లేటెస్ట్ గా టాలెంటెడ్ దర్శకుడు ప్రశాంత్ వర్మ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేయడం వైరల్ గా మారింది. హిడింబ నా మైండ్ బ్లాక్ చేసింది. చాలా సహజంగా ఇంట్రెస్టింగ్ గా ఈ చిత్రం ఉందని తెలిపాడు. అలాగే నాకు సెకండాఫ్ లో ఆ ట్విస్ట్ లు చాలా బాగా నచ్చాయి అని "విరూపాక్ష" సినిమా కానీ మీకు నచ్చితే "హిడింబ" కూడా తప్పకుండా నచ్చుతుంది ఖచ్చితంగా ట్రై చెయ్యండి అని సజెస్ట్ చేస్తున్నాడు. దీనితో తన రివ్యూ వైరల్ గా మారింది.

# 'బ్రో' పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసిన సాయిధరమ్ తేజ్




మెగా సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ ఇటీవల విరూపాక్ష మూవీ ద్వారా ఆడియన్స్ ముందుకి వచ్చి పెద్ద సక్సెస్ సొంతం చేసుకున్నారు. ఇక తాజాగా తన మావయ్య పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో కలిసి సముద్రఖని దర్శకత్వంలో బ్రో మూవీ చేస్తున్నారు. జులై 28న ఈ మూవీ గ్రాండ్ గా ఆడియన్స్ ముందుకి రానుంది. కేతికా శర్మ, ప్రియప్రకాష్ వారియర్, బ్రహ్మానందం, తనికెళ్ళ భరణి, రాజా చెంబోలు తదితరులు కీలక పాత్రలు చేసిన ఈ సినిమా తమిళ సూపర్ హిట్ వినోదయ సిత్తం కి రీమేక్ గా తెరకెక్కింది. ఇప్పటికే బ్రో నుండి రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ గ్లింప్స్ అలానే రెండు సాంగ్స్ అందరినీ ఆకట్టుకోగా త్వరలో ట్రైలర్ కూడా రిలీజ్ కి రెడీ అవుతోంది. ఇక తాజాగా ఒక ఇంటర్వ్యూ లో భాగంగా బ్రో గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసారు సాయి ధరమ్ తేజ్. ఈ సినిమాని దర్శకుడు సముద్రఖని ఎంతో అద్భుతంగా తెరకెక్కించారని, తమ మెగా ఫ్యాన్స్ తో పాటు నార్మల్ ఆడియన్స్ ని కూడా మూవీ ఎంతో ఆకట్టుకుంటుందనే ఆశాభావం వ్యక్తం చేసారు. ఇక మావయ్య పవన్ కళ్యాణ్ తో తన వర్క్ ఎక్స్ పీరియన్స్ ఎప్పటికీ నిలిచిపోతుందని, ఆయన నుండి తరచు ఎన్నో గొప్ప విషయాలు నేర్చుకుంటూ ఉంటానని, మా ఇద్దరి సీన్స్ ఆడియన్స్ ని ఎంతో అలరిస్తాయని తెలిపారు తేజ్. కాగా బ్రో మూవీ జులై 28న ఆడియన్స్ ముందుకి రానుంది.


# ట్రైలర్ తో ఆశలు.. సినిమా నిరాశలు..!



డైరెక్టర్ శోభన్ తనయుడు సంతోష్ శోభన్ హీరోగా వరుస ప్రయత్నాలు చేస్తున్నాడు. ఏక్ మిని కథతో ఓటీటీ హిట్ అందుకున్న అతను ఆ తర్వాత హిట్ కోసం వరుసగా సినిమాలు చేస్తున్నా వర్క్ అవుట్ అవ్వట్లేదు. ఈ ఏడాది ఆల్రెడీ 3 సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంతోష్ శోభన్ ఆ మూడింటిలో ఒక్కటి కూడా హిట్ అందుకోలేకపోయాడు. ఫలితాలతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తున్న సంతోష్ శోభన్ లేటెస్ట్ గా మరో మూవీతో వస్తున్నాడు. సంతోష్ శోభన్ హీరోగా అభిషేక్ మహర్షి డైరెక్షన్ లో వస్తున్న సినిమా ప్రేమ్ కుమార్. ఈ సినిమా ట్రైలర్ చూస్తే పెళ్లి కోసం హీరో పడే తిప్పల.. తనకు పెళ్లి కాదని తెలిసి పెళ్లిళ్లు చెడగొట్టేందుకు ఒక ఏజెన్సీ ఏర్పాటు చేసి అలా పెళ్లిల్లు చెడగొడుతుండటం అలా ఒక హీరో పెళ్లి చెడగొట్టాలని డీల్ చేసుకుని ఆ పెళ్లి చేయాలని డిసైడ్ అయ్యే కథతో ప్రేం కుమార్ వస్తుంది. ప్రేమ్ కుమార్ ట్రైలర్ కూడా సంతోష్ శోభన్ ఈసారి హిట్ కొట్టేస్తాడు అనేలా ఉంది. విచిత్రం ఏంటంటే సంతోష్ శోభన్ సినిమాలేమో కానీ అతను చేసిన సినిమాల ట్రైలర్స్ మాత్రం సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ప్రేమ్ కుమార్ మాత్రమే కాదు కళ్యాణం కమనీయం శ్రీదేవి శోభన్ బాబు అన్నీ మంచి శకునములే ఈ ట్రైలర్స్ అన్నీ చూస్తే పాజిటివ్ బజ్ ఏర్పడుతుంది. తీరా సినిమాకి వెళ్లి చూస్తే మాత్రం నిరాశ చెందక తప్పట్లేదు. ప్రేమ్ కుమార్ ట్రైలర్ కూడా ఇంప్రెసివ్ గానే అనిపించింది. మరి సంతోష్ శోభన్ ఈ సినిమాతో అయినా హిట్ ట్రాక్ ఎక్కుతాడా లేదా అన్నది చూడాలి. ట్రైలర్ తో ఆశలు నెలకొల్పే సంతోష్ శోభన్ సినిమాతో మాత్రం నిరాశ కలిగిస్తున్నాడు. యాక్టింగ్ పరంగా తను ఓకే అనిపించుకుంటున్నా సరే ఎంచుకున్న కథతో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేయడంలో విఫలమవుతున్నాడు. సంతోష్ శోభన్ సినిమాల ఫలితాల విషయంలో దర్శకుల ఫెయిల్యూర్ కూడా ఉంది. అన్నిటికీ మించి కుర్రాడికి లక్ కలిసి రావట్లేదు. కొద్దిగా లక్ కూడా తోడైతే వరుస సినిమాలతో మంచి ఎంటర్టైనింగ్ సినిమాలను అందించాలని చూస్తున్నాడు సంతోష్ శోభన్. మరి ప్రేమ్ కుమార్ అయినా అతని ఆశలను నిజం చేస్తుందా లేదా అన్నది చూడాలి. హిట్ వచ్చే దాకా పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడు సంతోష్ శోభన్. అయితే థియేట్రికల్ హిట్ కాకపోయినా డిజిటల్ శాటిలైట్ రైట్స్ రూపంలో బడ్జెట్ రికవర్ అవుతున్న కారణంగా అతనికి వరుస సినిమాలు వస్తున్నాయని తెలుస్తుంది.

# నోలన్ కూడా పూరీలా అంత స్పీడ్ గా తీసాడా?

పాపులర్ హాలీవుడ్ దర్శకుడు నోలన్ తెరకెక్కించిన ఓపెన్ హైమర్ ఈనెల 21న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న సంగతి తెలిసిందే. అభిమానుల భారీ అంచనాల నడుమ విడుదలకు సిద్ధమవుతున్న ఈ చిత్రం భారతదేశంలోను రికార్డులు సృష్టించడం ఖాయమన్న టాక్ వినిపిస్తోంది. ముంబై సహా మెట్రో నగరాల్లో ఐమ్యాక్స్ ఫార్మాట్ లో ఈ సినిమా అత్యంత భారీగా విడుదలవుతోంది. పూర్తిగా ఐమ్యాక్స్ కెమెరాలతో తెరకెక్కిన ఈ చిత్రం విజువల్ ట్రీట్ గా నిలుస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ సినిమా కథాంశం ఆసక్తికరం. అమెరికన్ అణుబాంబ్ సృష్టికర్త.. ఫాదర్ ఆఫ్ అటామిక్ బాంబ్ రాబర్ట్ ఓపెన్ హైమర్ బయోపిక్ చిత్రమిది. సిలియన్ మర్ఫీ టైటిల్ పాత్రలో నటించగా ప్రోమోలు ట్రైలర్ కు అద్భుత స్పందన లభించింది. అతడి నటన ఈ సినిమాకి ప్రధాన అస్సెట్ కానుంది. తాజాగా సినిమా ప్రమోషనల్ కార్యక్రమాల్లో సిలియన్ మర్ఫీ 'ఓపెన్ హైమర్' షూటింగ్ డేస్ గురించిన రహస్యాన్ని రివీల్ చేసారు. ఓపెన్ హైమర్ కేవలం 57 రోజుల్లోనే తెరకెక్కిందని ఆయన వెల్లడించడం షాకిస్తోంది. నిజానికి ఏ హాలీవుడ్ భారీ చిత్రం ఇన్ని తక్కువ పనిదినాల్లో తెరకెక్కినట్టు మనం వినలేదు. నోలన్ లాంటి రఫ్ మాస్టార్ ఇంత తక్కువ సమయంలో సినిమాని పూర్తి చేయడం ఆసక్తిని కలిగిస్తోంది. టాలీవుడ్ లో పూరి జగన్నాథ్ లాంటి దర్శకుడు మాత్రమే అంత తక్కువ సమయంలో సినిమాని పూర్తి చేయగలడన్న టాక్ ఉంది. ఇప్పుడు నోలన్ కూడా మరో పూరీలా మారాడంటూ అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఓపెన్ హైమర్ చిత్రంతో పాటు బార్బీ అత్యంత భారీగా విడుదలవుతోంది. బార్బీ నుండి నోలన్ చిత్రానికి తీవ్రమైన పోటీ నెలకొంది. కై బర్డ్ - మార్టిన్ %జీ%. షెర్విన్ రాసిన అమెరికన్



ప్రోమేథియస్: ది ట్రయంఫ్ అండ్ ట్రాజెడీ ఆఫ్ %జీ%. రాబర్ట్ ఓపెన్హైమర్ అనే పుస్తకం ఆధారంగా ఓపెన్హైమర్ చిత్రం తెరకెక్కింది.

# 'మహానటి' బాలీవుడ్ ఎంట్రీ ఇంట్రస్టింగ్ అప్డేట్



తమిళ ముద్దుగుమ్మ కీర్తి సురేష్ కోలీవుడ్ లో తన సినీ ప్రస్థానం ను మొదలు పెట్టింది. యంగ్ స్టార్ హీరోల కు జోడీ గా కీర్తి సురేష్ చాలా సినిమా లో నటించింది. తెలుగు లో నేను శైలజ సినిమా తో మంచి పేరు ను సొంతం చేసుకుంది. ఆ సమయం లోనే 'మహానటి' వంటి ఒక మంచి సినిమా లో నటించే అవకాశం కీర్తి సురేష్ కి రావడంతో వెనక్కి తిరిగి చూసుకోకుండా స్టార్ డం లభించింది. మహానటి సినిమా కేవలం తెలుగు భాష కు పరిమితం అవ్వలేదు.. పాన్ ఇండియా రేంజ్ లో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. మహానటి సినిమా తర్వాత కీర్తి సురేష్ ఒక వైపు లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేస్తూ మరో వైపు హీరోల కు జోడీ గా కమర్షియల్ సినిమాలు చేస్తూ వచ్చింది. అయితే వాటిల్లో కొన్ని మరీ తీవ్రంగా నిరాశ పరిచాయి. సక్సెస్.. ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా టాలీవుడ్.. కోలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తున్న కీర్తి సురేష్ కి తాజాగా బాలీవుడ్ నుండి పిలుపు వచ్చింది. కీర్తి సురేష్ మొదటి బాలీవుడ్ సినిమా కన్ఫర్మ్ అయింది. తమిళ దర్శకుడు కాలీస్ దర్శకత్వంలో బాలీవుడ్ యంగ్ స్టార్ హీరో వరుణ్ ధావన్ హీరో గా రూపొందబోతున్న సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్ గా ఎంపిక అయింది. వరుణ్ ధావన్ ఇటీవలే సమంత తో కలిసి సిటాడెల్ లో నటించిన విషయం తెల్సిందే. ఇప్పుడు వెంటనే మరో సౌత్ స్టార్ హీరోయిన్ అయిన కీర్తి సురేష్ తో నటించేందుకు ఓకే చెప్పడం జరిగింది. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమా షూటింగ్ అతి త్వరలో ప్రారంభం కాబోతుంది. మే 31 - 2024 న సినిమా విడుదల అయ్యేలా ప్లాన్ చేస్తున్నారట. కోలీవుడ్ లో కాస్త పర్వాలేదు అన్నట్లుగా కీర్తి సురేష్ కెరీర్ సాగుతుంది కానీ టాలీవుడ్ లో మాత్రం ఆశించిన స్థాయిలో దూసు కు పోవడం లేదు. గత ఏడాది మహేష్ బాబు తో నటించిన సర్కారు వారి పాట మంచి విజయాన్ని సొంతం చేసుకుంది.. దసరా కూడా ఆకట్టుకుంది. కానీ పెద్ద హీరోల సినిమాల్లో మాత్రం నటించేందుకు కొత్తగా ఆఫర్లు రావడం లేదు. చిరంజీవి భోళా శంకర్ సినిమా లో చెల్లి పాత్రలో కీర్తి సురేష్ నటించిన విషయం తెల్సిందే. ఆ సినిమా విడుదల అయిన తర్వాత కీర్తి సురేష్ కు ఏమైనా ఆఫర్లు దక్కుతాయేమో చూడాలి. వరుణ్ ధావన్ సినిమా తో హిందీ లో ఎంట్రీ ఇచ్చి అక్కడే బిజీ అయ్యేనా చూడాలి.

# పవన్ నటిస్తున్న ఆ మూవీ పై రూమర్స్ నిజమేనా ?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం నటిస్తున్న సినిమాల్లో హారీష్ శంకర్ తెరకెక్కిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ కూడా ఒకటి. శ్రీ లీల హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీ రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తుండగా దీనిని గ్రాండ్ లెవెల్లో మైత్రి మూవీ మేకర్స్ వారు నిర్మిస్తున్నారు. గబ్బర్ సింగ్ తరువాత దాదాపుగా పదేళ్ల విరామం అనంతరం తన అభిమాన పవర్ స్టార్ తో చేస్తున్న మూవీ కావడంతో దర్శకుడు హరీష్ శంకర్ దీనిని గ్రాండ్ లెవెల్లో భారీ మాస్ యాక్షన్ కమర్షియల్ ఎంటర్టైనర్ గా పలు జాగ్రత్తలు తీసుకుని తెరకెక్కిస్తున్నారట. ఇటీవల కొంతమేర షూటింగ్ జరుపుకున్న ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ యొక్క షూటింగ్ కొన్నాళ్ల పాటు నిలిచిపోనుందని, అందుకే అతి త్వరలో తన తదుపరి సినిమాని రవితేజ తో హరీష్ శంకర్ మొదలెట్టనున్నారని లేటెస్ట్ టాలీవుడ్ వర్గాల బజ్. అయితే దానికి కారణం ప్రస్తుతం పవన్ కళ్యాణ్ తన జనసేన పార్టీ కార్యకలాపాల్లో బిజీగా ఉండడమే అని అంటున్నారు. అయితే రెండు రోజులుగా పలు మీడియా మాధ్యమాల్లో వైరల్ అవుతున్న ఈ న్యూస్ పై ఉస్తాద్ భగత్ సింగ్ మేకర్స్ నుండి మాత్రం క్లారిటీ అయితే రావాల్సి ఉంది.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989